ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 26 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 341 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ..

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి మళ్లీ సీట్లు ఖరారయ్యాయి. మరో సిట్టింగ్






ద్వారకలో ప్రారంభించిన ప్రధాని మోదీ

2.3 కిలోమీటర్ల పొడవు, 27.20 మీటర్ల వెడల్పు

రెండువైపులా భగవద్గీత శ్లోకాలు,

- శ్రీకృష్ణుడి ఫొటోలతో ప్రత్యేక ఆకర్షణ
- తీగల వంతెనకు సుదర్శన్ సేతుగా నామకరణం

# దేశంలోనే పొడవైన కేబుల్ బ్రిడ్జి



**అహ్మదాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** దేశంలోనే అతి పొడవైన కేబుల్ బ్రిడ్జిని ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్లోని ద్వారకలో ఆదివారం ప్రారంభించారు. 2.3 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెన.. మొత్తం 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలతో నిర్మించారు. ఈ బ్రిడ్జి పై 2.5 మీటర్ల వెడల్పైన ఫుట్పాత్ కూడా ఉంది. ఈ తీగల వంతెనకు "సుదర్శన్ సేతు" అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకాతో అనుసంధానిస్తుంది. దీనిపై రెండు వైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉన్నాయి. వంతెనపై పలు చోట్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఒక మెగావాట్ విద్యుత్తు ఉత్పత్తి చేయనున్నారు. ద్వారకా పట్టణానికి ఓఖా పోర్టు దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో సుదర్శన్ వంతెన ఉంది. ద్వారకా దీశ్ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తం రూ.979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. 2017 అక్టోబర్లో మోదీ ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**3 నెలల పాటు 'మన్ కీ బాత్' బంద్**

రేడియో ప్రసార కార్యక్రమం 'మన్ కీ బాత్'పై ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మూడు నెలల పాటు ప్రసారాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. టూరిజం, సామాజిక కారణాలు, ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన కంటెంట్ క్రియేషన్ లో దేశ యువత గొప్పగా ఉందని చెప్పారు.

# మార్పు అంటే.. కరెంట్ కోతలా..

- సీఎం రేవంత్ అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నడు
- ఇప్పుడు కొందరికే అంటున్నడు
- రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్..
- రూ.500కే సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారు..
- తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



*అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు.*

# ప్రెస్‌అకాడమీ చైర్మన్‌గా కే. శ్రీనివాస్ రెడ్డి

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రెండేండ్ల పాటు పదవిలో కొనసాగింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాస్ రెడ్డిని నియమించింది రాష్ట్రం ప్రభుత్వం. ఈ మేరకు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన రెండేళ్లపాటు మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలనలో శ్రీనివాస్‌రెడ్డి మీడియా అకాడమీ ఛైర్మన్‌గా పని చేశారు. ప్రస్తుతం ఆయన ప్రజాపక్షం ఎడిటర్ గా ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ సర్కార్ అల్లం నారాయణను ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా

# సోలార్ విద్యుత్ ఉత్పత్తికి నూతన పాలసీ

- సింగరేణికి పూర్వవైభవం తెస్తాం
- ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తాం
- ప్రజల తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయం
- త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
- సింగరేణి కార్మికులకు కోటి రూపాయలు ఇన్స్యూరెన్స్
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** గత పదేళ్ల కాలంలో పూర్తిగా నిర్వీర్యమవుతున్న సింగరేణికి ఇందిరమ్మ రాజ్యంలో పూర్వ వైభవాన్ని తెస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఇంధన, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో రామవరంలో 10.5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సింగరేణి సీఎండీ ఎన్. బలరాంతో కలిసి ప్రారంభించారు. అనంతరం

మిగతా 2లో..

# నిత్యం ప్రజల్లో ఉండండి

## తేడా వస్తే అభ్యర్థిని మారుస్తా..బాబు వార్నింగ్

**అమరావతి, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** తొలి విడత ప్రకటించిన అభ్యర్థులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఎన్నికల ప్రణాళికపై దిశా నిర్దేశం చేశారు చంద్రబాబు. ఎన్నికల వరకు రోజూవారీ చేపట్టాల్సిన ప్రణాళికపై చర్చ, ఎన్నికల వరకు ప్రతి వారం రోజులకు ఓ సర్వే చేపడతామని చంద్రబాబు వెల్లడించారు. సర్వేల్లో ఏమైనా తేడా వస్తే అభ్యర్థులను మార్చేందుకూ వెనుకాడబోమని స్పష్టం చేశారు. టిక్కెట్లు వచ్చేశాయని నిర్లక్ష్యం తగదన్న చంద్రబాబు తెలిపారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకమన్న చంద్రబాబు ప్రభుత్వ విధానాలతో పాటు.. స్థానిక ఎమ్మెల్యేల పని తీరును ఎండ గట్టేలా కార్యక్రమాలు రూపొందించు కోవాల న్నారు. జనసేన క్యాడర్‌తోనూ



# విచారణకు రాలేను

- పార్టీ నాకు బాధ్యతలు అప్పగించింది
- ఆరు వారాల షెడ్యూల్ ఖరారైంది
- కావాలంటే వర్చువల్‌గా జవాబులిస్తా
- విచారణకు పిలవబోమని గతంలో సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చారు
- అది మీకూ వర్తిస్తుంది.. నోటీసులను ఉపసంహరించుకోండి!
- సీబీఐకి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ



# ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం



- తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్
- అవమానాలను భరించలేకనే ఒక్కొక్కరు బయటకు వస్తుండ్రు
- ప్రజల ఆకాంక్షల ఆధారంగా కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది
- రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తం
- మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లోకి జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్
- పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ

# సోలార్ విద్యుత్ ఉత్పత్తికి నూతన పాలసీ

ఏర్పాటు చేసిన సభలో భట్టి ప్రసంగించారు. సింగరేణిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్లు రాష్ట్ర, దేశానికే దశదిశా నిర్ధేశం కాబోతుందని అన్నారు. ఒకప్పుడు సింగరేణిని ఉద్యోగాల గనిగా పిలిచేవారని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల గనులు, ఉద్యోగాలు, విపరీతంగా తగ్గాయని , కాంగ్రెస్ ప్రభుత్వంలో వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామన్నారు. సింగరేణిని రాష్ట్రానికి ఆదాయం, విద్యుత్, అవసరానికి బొగ్గు అందించే సంస్థగా కాకుండా నిరుద్యోగులకు ఉపాధిని అందించే కల్పవృక్షంగా చూస్తామని అన్నారు. తెలంగాణకే తలమానికంగా ఉన్న సంస్థకు అన్నిసహాయ సహకారాలు అందించి కాపాడుకుంటామని తెలిపారు. సంస్థ నుంచి ఆర్జించే లాభాలతో రాష్ట్ర ప్రగతితో పాటు కార్మికుల ప్రగతిని కూడా అందిస్తామని అన్నారు. సంస్థ విస్తరించి ఉన్న ప్రాంతాలలోని స్థానికులకే 80శాతం ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ఉత్తర్వులు జారీ చేశామని, పర్మినెంట్ ఉద్యోగాల తో కాంట్రాక్ట్ ఉద్యోగాలలో కూడా స్థానికులకే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పదేళ్లుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను రివేజ్ చేయకపోవడంతో చాలీ చాలని వేతనాలతో ఆ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, త్వరలోనే ప్రభుత్వంలో ఈ నిర్ణయాన్ని తీసుకుని అత్యధిక వేతనాలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థలో కల్పిస్తున్న కారుణ్య నియామకాలకు వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40ఏళ్లకు పెంచామని తెలిపారు. ఈ విషయంపై సింగరేణి బోర్డు సైతం అంగీకరించిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన బొగ్గు బ్లాక్‌ల పాలసీ ప్రకారం యాక్షన్‌లో పాల్గొనేందుకు గత ప్రభుత్వం అంగీకరించకపోవడంతో మన గనులను ఇతరులు దక్కించుకున్నారన్నారు. బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనేందుకు యాజ మాన్యానికి నిర్ధేశమైన హామీ ఇస్తున్నామని, రాష్ట్రంతో పాటు గనులు విస్తరించి ఉన్న అన్ని ప్రదేశాలలోని బొగ్గు గనుల బ్లాక్‌లలో సింగరేణి పాల్గొని వాటిని కేటాయించుకోవాలని, తద్వారానే సంస్థకు మనుగడ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10లక్షల ఆరోగ్య శ్రీ పెంపును అమల్లోకి తెచ్చామన్నారు. ఈ నెల 27న గృహజ్యోతి పథకం 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ర రీ. 500లకే గ్యాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో వచ్చిన కరెంటు బిల్లును మార్చి నెలలో కట్టాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రజలకు హామీలిచ్చి మరిచిపోయే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప ని చేస్తామన్నారు.

**-ఛిద్రమైన వ్యవస్థను పునర్నిర్మిస్తాం : మంత్రి తుమ్మల**

గత పాలకుల నిర్లక్ష్యంతో ఛిద్రమైన రాష్ట్ర వ్యవస్థను పునర్నిర్మించేందుకు అహర్నిశలు కష్టపడతామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి ప్రారంభించిన ఈ సోలార్ ప్రక్రియను దేశమే ఆచరిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని సైతం సోలార్ విప్లవం వైపు అత్యంత శ్రద్ధతో ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సింగరేణి ఈ సోలార్ ప్రక్రియను అత్యంతవేగవంతం చేయాలని సూచించారు. రాబోయే కాలంలో విద్యుత్‌పైనే ఎక్కువ ఆధారపడాల్సి ఉంటుందని, కాలానుగుణంగా బొగ్గు నిల్వలు తగ్గుతున్న క్రమంలో సూర్యుడిపైనే పూర్తి ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రానికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఇవ్వగలిగితేనే వ్యవసాయాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చుని, రాష్ట్రంలో ఉన్న 30వేల పంపుసెట్లకు కూడా సోలార్ విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ పథకంలోని ఆరు గ్యారంటీలలో భాగంగా నిరుపేద కుటుంబానికి ఇచ్చే 200యూనిట్లకు కూడా సరిపడా సోలార్ ప్లేట్లను ఆయా నివాసాలపై ఏర్పర్చగలిగితే రాష్ట్రానికి వ్యయ భారం భారీగా



తగ్గుతుందని తెలిపారు. కార్మికులకు సంక్షేమం అందించే విషయంలో ఆయా సంఘం నాయకుల సూచనలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. డీఎంఎఫ్టీ నిధులను ఆయా ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని, ప్రముఖంగా వైద్యం, విద్యకు ఎక్కువగా ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. గనులు విస్తరించి ఉన్న ప్రాంత ప్రజల సౌకర్యార్ధం సరిపడా రోడ్డు, వీధిలైట్లు, నిరుద్యోగులకు స్కిల్ డవలప్‌మెంట్ తరగతులు, ఇతర సౌకర్యాలు కల్పించేలా కృషి చేయాలని సంస్థ సీఎండీని కోరారు.

**– ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయం : సింగరేణి సీఎండీ ఎన్. బలరాం**

సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి, కార్యక్రమాలకు సహాయ సహకారాలు, ప్రోత్సాహం, భరోసా నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని సింగరేణి సీఎండీ ఎన్. బలరాం అన్నారు. బొగ్గుట్టగా పిలువబడే ఇల్లెందు ప్రాంతంలో మొదలైన సింగరేణి ప్రగతి ప్రస్థానం 134ఏళ్లుగా అప్రతిహాతంగా కొనసాగుతోందని, రాష్ట్రంలోని కోట్లాది మంది జీవితాలలో వెలుగులు నింపుతుందని తెలిపారు. సింగరేణి తల్లి చల్లని చూపుతో కుగ్రామాలుగా ఉన్న కార్మిక క్షేత్రాలు నేడు పట్టణాలు, మునిసిపాలిటీగా, జిల్లా కేంద్రాలుగా, నగరాలుగా అభివృద్ధి చెందుతున్నాయనిహర్షం వ్యక్తం చ??టశారు. దేశంలోని బొగ్గు సంస్థలో థర్మల్, సోలార్ , విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా సింగరేణి గుర్తింపు పొందిందని అన్నారు. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సంస్థ థ ర్మల్ ప్రాజెక్టు ఇప్పుడు ముందు వరుసలో ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్ వినియోగంలో 12శాతం సంస్థ థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారానే ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. సింగరేణి థర్మల్ కేంద్రం పని తీరు గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సింగరేణిపై నిర్వహించిన తొలి సమీక్షలోనే మరో 800మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సోలార్ రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా ప్లాంట్లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు కంపెనీ వ్యాప్తంగా ఎనిమిది ఏరియాలలో ఉన్న ఖాళీ స్థలాలు, ఓబీ డంప్‌లపై 224 మెగావాట్ల ప్లాంట్లను ప్రారంభించి ఉత్పత్తి కొనసాగిస్తున్నామని అన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోని జలాశయంపై ఏర్పాటు చేసే ఐదు మెగావాట్ల ఫ్లోటింగ్ ఎనర్జీని కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పూర్తయిన సోలార్ ప్లాంట్ల ద్వారా 900మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం రామవరం సమీపంలో ప్రారంభించిన 10.5 మెగావాట్ల ప్లాంట్ ద్వారా సంవత్సరానికి 16మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. సింగరేణి తరుపున పర్యావరణహిత చర్యల్లో భాగంగా ఆరు కోట్లకు పైగా మొక్కలను నాటి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్ముందు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో పలు పంచుకునేందుకు సింగరేణి ఎప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక అల, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సింగరేణి డైరెక్టర్‌లు వెంకటేశ్వరరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, జీఎంలు హనుమంతరావు, దీక్షితులు, బసవయ్య, కార్మిక సంఘం నాయకులు సీతారామయ్య, జనక్ ప్రసాద్, రజాక్, ఆల్బర్ట్ , ఆంతోటి నాగేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# విచారణకు రాలేను

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)

సీబీఐ విచారణకు ఎమ్మెల్సీ కవిత రేపు. హాజరుకావడంలేదు. సీబీఐ విచారణకు ఎందుకు రావడం లేదోనని సుదీర్ఘ లేఖ రాసింది కవిత. కాగా.. లిక్కర్ స్కాం కేసులో రేపు తమ ముందు హాజరు కావాలని కవితకు సీబీఐ 41ఏ నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐకి లేఖ రాసింది. లేఖలో కీలక అంశాలను ప్రస్తావించింది ఎమ్మెల్సీ కవిత. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయండి లేదా ఉపసంహరించుకోండని తెలిపారు. ఒకవేళ తన నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ముందే నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్న రీత్యా.. ఈ నెల 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదని పేర్కొన్నారు.

సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2022 డిసెంబరులో అప్పటి ఐవో ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారు.. గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. సెక్షన్ 41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదని అన్నారు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావునిస్తోంది.. తనకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుందని అన్నారు. ఇది తన ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందని ప్రస్తావించారు

# నిత్యం ప్రజల్లో ఉండండి

సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్లాలన్నారు చంద్రబాబు. పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలి అని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు చంద్రబాబు. సిద్ధం అని సభలు పెడుతున్న జగన్ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయారని చంద్రబాబు గుర్తు చేశారు. ఎంత సీనియర్ నేతైనా.. నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలున్నా చివరి నిముషం వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలని చంద్రబాబు ఆదేశించారు . నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న నాయకలు, కార్యకర్తలను మీరు కలుపుకుని పోవాలని సూచించారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి మీరే కలవాలన్నారు. తానే అభ్యర్థి కదా అని ఈగోతో వ్యవహరిస్తే కుదరదని స్పష్టీకరించారు. తటస్థులు కలవాలని, రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరాలని హితవు పలికారు. దొంగ ఓట్లను అరికట్టేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోవాలని, ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు కుతంత్రాలు చేస్తారన్న చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)

మొదటి నుంచి పార్టీలో కొనసాగుతూ.. అభివృద్ధి కోసం కష్టపడుతున్న కాంగ్రెస్ నాయకులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక హామీ ఇచ్చారు. ప్రతి లీడర్ కు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఆమె భర్త, బీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకుడు శోభన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్లో ఏఐసీసీ ఇన్ చార్జి దీపా దాస్ మున్షీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శ్రీలత శోభన్ రెడ్డి మంచిపని చేశారు.

వారు బీఆర్ఎస్ కోసం 24 ఏండ్లు కష్టపడ్డరు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అమరుల త్యాగాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఉద్యమకారులను విస్మరించింది. ఆ పార్టీలో జరుగుతున్న అవమానాన్ని భరించలేక కాంగ్రెస్ లోకి నాయకులు వస్తున్నరు. మొదటి నుంచి ఉన్నవారిని కాకుండా చివర్లో ఇతర

పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు కట్ట బెట్టడం ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణ కోసం పోరాడిన వారికి సముచిత స్థానం ఇస్తం. రాష్ట్రంలో ప్రజలందరిని సంక్షేమ అభివృద్ధి వైపు నడిపించేందుకు కట్టుబడి ఉన్నం. కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆకాంక్షల ఆధారంగా ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీలో ప్రతి నాయకుడికి సముచిత స్థానం ఉంటుంది' అని మంత్రి హామీ ఇచ్చారు.

ఉద్యమకారులకు న్యాయం జరగలేదు

బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్తగారింటి నుంచి తల్లి గారి ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్లో చేరిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 'బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేశాను. ఉద్యమకారులుగా మాకు సరైన న్యాయం జరగలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్తగారింటి నుంచి తల్లి గారి ఇంటికి వచ్చినంత ఆనందం కలిగింది. ఎవరి ఒత్తిడి లేకుండానే ఇష్టపూర్తిగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా' అని ఆమె ప్రకటించారు.

# మదనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## అయిదుగురు మృతి

మదనపల్లి, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)

ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి–బెంగళూరు రోడ్డులోని బర్లపల్లి వద్ద ఆదివారం రాత్రి స్కూటర్‌ను స్కార్పియో ఢీకొనడంతో స్కూటర్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్కార్పియోలో ఉన్న వ్యక్తులు అక్కడి నుంచి తప్పించుకుని పోయే క్రమంలో.. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో మరో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో కొల్లావారిపల్లికి చెందిన ఇద్దరు, స్థానిక రామారావు కాలనీకి చెందిన మరో ముగ్గురు ఉన్నారు.

తీవ్ర విషాదాన్ని నింపిన ఘటనకు సంబంధించి మదనపల్లి తాలూకా సిఐఎస్ శేఖర్ కథనం మేరకు వివరాలు.. మదనపల్లి మండలం బార్లపల్లి సమీపంలోని కోళ్ల వారి పల్లికు చెందిన చంద్ర, సుబ్రహ్మణ్యం ఆచారిలు పాలు పోయడానికి బెంగళూరు రోడ్డుకు బైకులో వచ్చారు. పాలు పోసి ఇంటికి వెళుతున్న సమయంలో మదనపల్లి రామారావు కాలనీకి చెందిన ఓ స్కార్పియో బెంగళూరుకి వెళ్లి పని ముగించుకుని తిరిగి మదనపల్లికి వచ్చే క్రమంలో పాలు పోసి వెళుతున్న బైకును ఢీకొంది.

ఈ ప్రమాదంలో కోళ్లబారిపల్లికి చెందిన చంద్ర సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదం చేసి తప్పించుకుని పారిపోయే క్రమంలో స్కార్పియో మరికొంత దూరం మదనపల్లి వైపు వెళ్లి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. ఈ ఘోర ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడ్డ వారిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వారంతా మదనపల్లి పట్టణం, రూరల్ మండలానికి చెందిన వారు కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. చనిపోయిన కొందరి వివరాలు తెలియాల్సి ఉండగా మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని మార్చిది తరలించికేసు నమోదు చేసినట్లు సీఐఎస్ శేఖర్ తెలిపారు.




# మార్పు అంటే.. కరెంట్ కోతలా..

**నాగర్ కర్నూల్/అచ్చంపేట, ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్)**

అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి కొద్ది రోజులు భరిస్తామని.. తర్వాత వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతడని ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌కి 30 సీట్లు కూడా రాకపోవునన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు.

**రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్..**

లంకె బిందెల కోసం దొంగలు అర్ధరాత్రి తిరుగుతారని.. కానీ సచివాలయంలో రాజకీయ నాయకులు తిరుగరన్నారు. లంకె బిందెలు వెతికే రేవంత్ రెడ్డి పాత బుద్దులు మళ్లీ బయటకి వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, తాగునీటి గోసలు ప్రారంభమయ్యాయన్నారు. ఇదే మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను నిర్వహించే తెలివి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలోకి వస్తామని అనుకోలేదని.. అందుకే అడ్డగోలుగా హామీలు ఇచ్చారని.. అందరికీ అన్ని ఇస్తామన్నారు. అప్పుడేమో అందరికీ అన్ని ఇప్పుడేమో కొందరికి మాత్రమే కొన్ని ఇస్తామంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు.

**రూ.500కే సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారు..**

వాళ్లందరి నెలకు రూ.2,500 ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. రూ.500 సిలిండర్ అన్నాడని.. 1.24కోట్ల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని.. వాళ్లంతా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తా అన్నాడని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని మండిపడ్డారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దాం అనుకున్నామని.. శ్రీకృష్ణుడు శిశుపాలుడి 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నాం కానీ.. కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీఆర్ఎస్ పార్టీపై, తమపై, పార్టీ అధినేతపై అడ్డగోలుగా విమర్శలు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ భవిష్యత్తు పైన భరోసా ఉంది నమ్మకం ఉన్నదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలను ఒక్క సంవత్సరం కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారన్నారు.

**తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..**

వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

# తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ..

ఎంపీ సోయం బాపూరావు పేరును బీజేపీ అధిష్ఠానం తొలి జాబితాలో ప్రకటించలేదు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను 6 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ మరో 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

ప్రస్తుతం ప్రకటించిన ఆరుగురు అభ్యర్థుల్లో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ముగ్గురికి మళ్లీ వారి సిట్టింగ్ స్థానాలనే బీజేపీ హైకమాండ్ కేటాయించింది. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి, బండి సంజయ్ కరీంనగర్ నుంచి, ధర్మపురి అరవింద్ నిజామాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీలుగా బరిలో దిగనున్నారు. వారితోపాటు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల నుంచి, డాక్టర్ వెంకటేశ్వరరావు ఖమ్మం నుంచి, బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నుంచి బీజేపీ అభ్యర్థులుగా ఖరారయ్యారు.

కాగా, తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 16 స్థానాలు గెలువాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా గెలుపుగుర్రాలకే టికెట్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు ఇవాళ ఆరుగురు అభ్యర్థులతో తొలి జాబితాను వెల్లడించింది. వీరితోపాటు ఆదిలాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు, మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణకు, మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్‌కు ఎంపీ టికెట్‌లు ఇవ్వాలని బీజేపీ నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి పోటీచేసి ఓడిపోయిన రఘునందనరావుకు కూడా మెదక్ ఎంపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది.



# నిజాంసాగర్ ఆధునీకరణ.. మరో రూ.127 కోట్లు కేటాయింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)**
సాగునీటి రంగంలో పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వేలకోట్ల అంచనా వ్యయాలు పెరిగినప్పటికీ ఆధునీకరణకు నోచుకోని ప్రాజెక్టులను పునరుద్ధరించి వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తుంది. ఎప్పటికప్పుడు నిపుణులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటుంది. ఈనేపథ్యంలో తెలంగాణలో నిజాంరాజులు తొలిసారిగా రూపొందించిన నిజాంసాగర్ ప్రాజెక్టు పై రేవంత్ రెడ్డి సర్కార్‌దృష్టి సారించింది. ప్రాజెక్టు కాలువలను ఆధునీకరించడంతో పాటుగా పూడికలు తీసి నీటినిల్వ సామర్థ్యం పెంచేందుకు చర్యలు చేపట్టింది.

ప్రాజెక్టు నిర్మించి శతాబ్దకాలమైనా ఆధునీకరణ పనులు పూర్తి కాకపోవడంతో నిర్దేశిత లక్ష్యానికి నిజాంసాగర్ దూరంగానే ఉంది. మంజీర నదిపై 1923లో నిర్మాణం ప్రారంభించి 1931లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు లక్ష్యం 29.72 ఎకరాలు కాగా ఇప్పటికీ 17.91 టీఎంసీ కే పరిమితమైంది. ఆధునీకరణ పేరుతో ప్రణాళికలు రూపకల్పన చేసిన అంచనా నిధుల పేరుతో జీఓ లు విడుదలైనా ఆధునీకరణ పనులు అరకొరగానే జరగడంతో ఇప్పటికీ పూర్తి స్థాయి లక్ష్యం చేరుకోలేక పోయింది. అయితే తొలిసారిగా 1972లో ప్రాజెక్టును ఆధునీకరించే ప్రయత్నం జరిగింది. 1200 నుంచి 1400 ఎఫ్ ఆర్ ఎల్ పెంచారు.
అయితే ఆతర్వాత 1992-93వరకు ప్రాజెక్టు ఇన్‌ఫ్లో స్థిరంగానే ఉంది, అనంతరం పాలకవర్గాలు ప్రణాళికలకే పరిమితం కాగా పూడిక పెరిగి 8 టీఎంసీలకు చేరుకుంది, ఈ నేపథ్యంలో 2005-2006లో పూడికతీత కొంత మేరకు తీసి నీటిసామర్థ్యం పెంచగలిగారు. ఆతర్వాత ప్రాజెక్టు ఆధునీకరణకు ప్రణాళికలు, నిధుల మంజూరు జరిగిందే కానీ ముందుకు కదలలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే నిజాంసాగర్ ఆధునీకరణ పేరుతో రూ.742కోట్ల పరిపాలనా పరమైన అనుమతులు ఇచ్చి కాలువల ఆధునీకరణ ప్రారంభించినప్పటికీ సంవత్సరానికి అంచనావ్యయం పెరుగుతోందే కానీ పనులు పూర్తి కాకపోవడంతో ఆయకట్టు స్థిరీకరణ అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. అనంతరం అనేక పర్యాయాలు అంచనా బడ్జెట్ ను సవరించడంతోనే సరిపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంసాగర్ ఆధునీకరణపై దృష్టి సారించింది. పనుల్లో వేగం పెంచేందుకు ఇటీవల అధికారులు నిజాంసాగర్ ప్రాజెక్టును క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరో రూ. 127 కోట్లు అవసరమవుతాయనే అంచనాను రూపొందించారు. ప్రధానంగా ఈ ప్రాజెక్టు పరిధిలో విస్తరించి ఉన్న 155 కిలోమీటర్ల ప్రధానకాలువ, 283ఉపకాలువలు, 82 పంపిణీ కాలువలను ఆధునీకరించడంతో నిజాంసాగర్ పూడిక తీయాల్సిన అవశ్యకత ఏర్పడిందని అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. 1972లో ఈ ప్రాజెక్టుకు హైడ్రాజికల్ సర్వే అనంతరం ఇప్పటివరకు సర్వే జరగలేదు. ఈ నేపథ్యంలో త్వరలో హైడ్రాజికల్ సర్వే జరగనున్నట్లు తెలుస్తోంది. నిజాం కాలంలో మంజీర నదిపై తొలిసారిగా నిర్మించిన నిజాం సాగర్ నిజాంల పాలనలో నిర్మించిన తొలి ప్రాజెక్టుగా చరిత్రలో నిలిచిపోయినప్పటికీ ప్రాజెక్టును పదిలపర్చుకునే ప్రయత్నాలు వేగవంతంగా జరగపోవడంతో ఇప్పటికీ ఆధినీకరణ ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించింది. పెండింగ్ పనులను పూర్తి చేసి అదనంగా 19వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అదనంగా బాన్సు వాడ, బోధన్ నియోజకవర్గాల్లో కాలువల ఆధునీకరణ చేయనున్నట్లు సమాచారం.

# అవినీతి రహిత దేశంగా భారత్



**పెద్దపల్లిరూరల్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)**
అవినీతి రహిత దేశంగా భారత్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలల విస్తరించేలా సుపరిపాలన అందించిన ఘనత బీజేపీ సర్కార్ దేనని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా మోడీని చేయాలని చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ఆదివారం పెద్దపల్లికి చేరుకుంది. పెద్దపల్లి మండలం స వద్ద కేంద్రమంత్రికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లిలో నిర్వహించిన యాత్ర అనంతరం జండా చౌరస్థాలో నిర్వహించిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే 5వ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందన్నారు. ఆర్థికాభివృద్ధిలో భారత్ ముందంజలో ఉందని తెలిపారు. పాలనాదక్షుడిగా కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను అంతం చేసే దిశగా మోదీ నిర్ణయాలు ఉండబోతాయని ధీమా వ్యక్తం చేశారు. మహిళలలు బిజెపికి మరోసారి ఓటు వేసి మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఆచరణ సాధ్యంకాని హామీలతో గెలుపొందిందని రూపాలా దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెడతామన్నారు. కాంగ్రెస్ స్కాముల పార్టీ అని ఒక ఎంపి ఇంట్లో లెక్కలు తేలని రూ. 3 కోట్ల నగదు దొరకడం ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 10ఏళ్ల మోడీ పాలనను చూసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకమన్నారు. బీజేపీ 16 స్థానాల్లో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునిల్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, పార్లమెంట్ ప్రభారి కొప్పు భాష, పార్లమెంటు ఇంచార్జీ రావుల రాంనాథ్, దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, నాయకులు క్యాతం వెంకట రమణ, పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, దాడి సంతోష్, మేకల శ్రీనివాస్ యాదవ్, కోదాటి రమణా రావు, పోల్సాని సంపత్ రావు, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఉప్పు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తులేదు

### కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేడు.. కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)**



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేడంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్, బీజేపీలపై సైటర్లు వేశారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మొదటివారంలో పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయంటూ జోష్యం చెప్పారు. బీఆర్ఎస్ తెలంగాణలో ఒక్కసీటు గెలవకున్న నష్టం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీలంటూ మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17కి 17సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్‌ని ఇంటికి పంపించడం గ్యారంటంటూ చవాక్కులు పేల్చారు. రాహుల్ గాంధీ ఎంపీ ఎన్నికల తర్వాత విదేశాలకు వెళ్ళిపోతారంటూ, కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేడని సైటర్లు వేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అయినట్టేనని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే సత్తా రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఇంకో రెండు నెలలు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నాయకులను గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు.

# లాస్యనందిత మృతితో విస్మయానికి గురయ్యా



### కుటుంబానికి అండగా ఉంటాం-కేటీఆర్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. ఆదివారం ఉదయం స్వయంగా లాస్య ఇంటికి వెళ్లి కుటుంసభ్యులకు ధైర్యం చెప్పారు. లాస్య నందిత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదంకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని విస్మయానికి గురైనట్లు కేటీఆర్ చెప్పారు. నేను విదేశాల్లో ఉండటం వల్ల రాలేక పోయానని అన్నారు. లాస్య నందితను గత పదిరోజులుగా అనేక ప్రమాదాల వెంటాడాయని, గతేడాది సాయన్న చనిపోవటం, ఇప్పుడు లాస్య నందిత మృతితో కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణుల్లో తీరనిశోకాన్ని నింపిందన్నారు. ఆమె కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు కేటీఆర్ చెప్పారు.

## గ్యాస్ పథకానికి రూ 80 కోట్లు నిధులు విడుదల



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)**
మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రూ.500 సిలిండర్ పథకాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పథకానికి నిధుల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ పాలనాపరమైన ఉత్తర్వులిచ్చింది.


# నేడు సుప్రీంకోర్టులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ..



ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై రేపు (సోమవారం) విచారణ జరగనుంది. సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 12 ఈ పిటిషన్ పై విచారణ జరగ్గా ధర్మాసనం రెండు వారాలకు (ఫిబ్రవరి 26కు) వాయిదా వేసింది. చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేసింది.
స్కిల్ కేసులో చంద్రబాబు గతేడాది సెప్టెంబరులో అరెస్టు కాగా.. ఏపీ హైకోర్టు నవంబరులో బెయిల్ మంజూరు చేసింది. తొలుత తాత్కాలిక బెయిల్ ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ ను ఏపీ హైకోర్టు మంజూరు చేసింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను సవాలు చేస్తూ ఏపీ సీఐడీ సుప్రీంకోర్టుకు వెళ్లింది.

# ఫిబ్రవరిలో పీక్

### గణనీయంగా పెరిగిన విద్యుత్ డిమాండ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్)**
మండుతున్న ఎండలతో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచే రికార్డు స్థాయిలో ఎండల తీవ్రత ఉండటంతో అదే స్థాయిలో విద్యుత్ వినియోగం గ్రేటర్ పరిధిలో పెరిగింది. ఈనెల 8న 65 మిలియన్ల యూనిట్ల వినియోగం జరగ్గా, అదే సమయంలో గతేడాది ఫిబ్రవరి 55 మిలియన్ యూనిట్లకు మించలేదు. దీంతో ఏడాది ఫిబ్రవరి నుంచి విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నదని అధికారులు తెలిపారు.
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గతేడాదితో పోల్చుకుంటే జనవరిలో 9.47 శాతం, ఫిబ్రవరిలో 12.27 శాతం అధిక వినియోగం నమోదైందని తెలిపారు. 2023 ఫిబ్రవరిలో గరిష్ఠ విద్యుత్ డిమాండు 2930 మెగా వాట్లు ఉండగా, 2024 ఫిబ్రవరి 23వ తేదీ నాటికి 3174 మెగావాట్లు నమోదైంది. ఏటా వేసవిలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతూనే ఉంటుందని, దానికి అనుగుణంగా విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి వేసవి డిమాండును తట్టుకునేలా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకొని అవసరమైన పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డీటీఆర్‌లు, కొత్త లైన్లను ఏర్పాటు చేసే పనిలో విద్యుత్ యంత్రాంగం నిమగ్నమైంది

# ఇద్దరు యువకుల మృతి

### వాగులో పడి ఒకరు, కెనాల్‌లో పడి మరొకరు..

ఖానాపురం/కాశీబుగ్గ, ఫిబ్రవరి 25: పాకాల వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ కాశీబుగ్గ 19వ డివిజన్‌కు చెందిన ఎండీ జాకీర్(24) టైర్ల షాపులో పనిచేస్తున్నాడు. ఆదివా రం సెలవు కావడంతో విందు చేసుకునేందుకు ఇద్దరు మిత్రులు ఎస్డీ షరన్, చింతల్ బ్రిడ్జి ప్రాంతానికి చెందిన ఎస్‌డీ రెహాన్‌తో కలిసి వచ్చారు. గిరకతాళ్ల సమీపంలో విందు ఈత కొట్టేందుకు సమీపంలోని వాగు వద్దకు వెళ్లారు. ముగ్గురికీ ఈత రాదు. మొదట జాకీర్ తక్కువ లోతు నీళ్లలో దిగాడు. అతడు నిలబడిన రాయి పాకురు పట్టి ఉండడంతో జారి వాగులో పడిపోయి నీళ్లలో మునిగిపోయాడు. స్నేహితులు ఇద్దరు అతడిని కాపాడేందుకు నీళ్లలో దిగి మునిగిపోతుండగా కేకలు వేశారు. వారికి చెట్టుకొమ్మ దొరకడంతో పట్టుకున్నారు. కేకలు విన్న ఆటోడ్రైవర్ మడిపెద్ది రమేశ్, రైతు జంపయ్య ఇద్దరిని బయటకు తీశారు. జాకీర్‌ను రక్షించేందుకు ప్రయత్నించగా అప్పటికే నీట మునిగి మృతి చెందాడు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకుని మృతదేహా న్ని బయటకు తీసి మృతుడి కుటుంబసభ్యులకు తెలియజేశారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని నర్సంపేటలోని మార్చురీకి తరలించారు. మృతుడికి తండ్రి ఆటోడ్రైవర్, తల్లి, సోదరుడు ఉన్నారు.

ధర్మసాగర్ : మండలంలోని ఎలుకుర్తి గ్రామం దేవాదుల సౌత్ కెనాల్‌లో పడి రఘుతేజ ఆదివారం మృతి చెందాడు. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉర్సు కరీమాబాద్‌కు చెందిన దూడ రఘుతేజ (26) నర్సింగరావుపల్లె గ్రామంలోని మండల అరుణ్ కుమార్ ఇంటికి దశదినకర్మకు వచ్చాడు. రఘుతేజ, అరుణ్‌కుమార్, రోహిత్ ఎలుకుర్తి సమీపంలోని దేవాదుల సౌత్ కెనాల్ వద్ద కు బహిర్భూమికి వెళ్లారు. కెనాల్‌లోకి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి రఘుతేజ చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమా ర్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు.

# మిల్కీ బ్యూటీ.. కిర్రాక్ ఫొటోషూట్..!



టాకీస్: 20 ఏళ్ల క్రితం సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయినప్పటికీ అందం విషయంలో ఈ అమ్మడు ఏ మాత్రం తగ్గదెలే అనిపిస్తోంది. ఆకట్టుకునే అందంతో ఇంకా సినిమాల్లో రాణిస్తోంది. శ్రీ మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన తమన్నా.. అనంతరం పలు సినిమాల్లో నటించి ఎన్నో హిట్లు తన ఖాతాలో వేసుకుంది. అందం, నటనతో తనదైన శైలిలో రాణిస్తూ.. అటు బాలీవుడ్ లోనూ ఇటు సౌత్ లోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో కన్నా బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది ఈ బ్యూటీ. షూటింగ్ ల్లో ఫుల్ బిజీగా ఉన్నప్పటికీ.. అభిమానులకు మాత్రం సోషల్ మీడియా ద్వారా టచ్ లో ఉంటోంది. ఇంట్రెస్టింగ్ పోస్టులను వారితో పంచుకుంటోంది. ఆకట్టుకునే అందంతో ఫొటో షూట్స్ చేస్తూ.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తోంది. తాజాగా రెడ్ స్ట్రాప్ లెస్ గౌన్ లో కిర్రాక్ గా ఫొటోషూట్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫొటోల్లో స్టన్నింగ్ లుక్స్ తో అదరగొట్టింది. ప్రస్తుతం తమన్నా ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఈ ఫొటోలకు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తమన్నా ఫిట్ నెస్, గ్లామర్ ను పొగుడుతూ ఫాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మిల్కీ బ్యూటీ అందం ఏ మాత్రం తగ్గలేదని కితాబిస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. అరణ్మనై 4, వేదా వంటి చిత్రాల్లో ఆమె నటిస్తోంది.

# అందాల ఆరబోతలో తగ్గేదేలే..!

టాకీస్: తగ్గేదేలే అంటూ ప్రజెంట్ హీరోయిన్లకు పోటీగా గ్లామరస్ పోజులు ఇస్తోంది. అందాల ఆరబోతలో దూసుకుపోతోంది. నాలుగు పదుల వయసులో కూడా నెట్టింట సెగలు పుట్టిస్తోంది. ఎప్పటికప్పుడు ఫ్యామిలీ అప్డేట్స్ తోపాటు సమాజంలో జరుగుతున్న వివిధ విషయాలపై స్పందిస్తుంటోంది. పార్టీలు, ఫారిన్ లో చిల్ అయిన ఫొటోలను పోస్ట్ చేస్తుంటుంది. కెరీర్ అప్డేట్స్ కూడా ఇస్తూ ఫ్యాన్స్ తో ఫుల్ గా టచ్ లో ఉంటోంది. తాజాగా స్టైలిష్ ఫొటోలను పోస్ట్ చేసింది మంచు లక్ష్మి. వెడ్డింగ్ సీజన్ లో పర్ఫెక్ట్ మెహెందీ లుక్ అంటూ ఇటీవల ఎల్లో కలర్ డ్రెస్ లో దిగిన ఫొటోలను షేర్ చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు సంగీత్ పిక్స్ అంటూ పంచుకుంది. గ్రే కలర్ ట్రెండీ ఔట్ ఫిట్ లో అందాలు ఆరబోసింది. ఫ్లోరల్ కోట్ వేసుకుని కొంటె చూపులతో ఆకట్టుకుం టోంది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# ఫిల్మ్ ఫేర్ కవర్ పై వరుణ్, మానుషీ చిల్లర్



టాకీస్: మెగా ప్రిన్స్, యంగ్ హీరో వరుణ్ తేజ్.. గట్టి హిట్ కోసం కొన్నేళ్లుగా ట్రై చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీ ఆపరేషన్ వాలెంటైన్ తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా.. మార్చి 1వ తేదీ థియేటర్లలోకి రానుంది. బాలీవుడ్ బ్యూటీ మానుషీ చిల్లర్ ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా వరుణ్ మానుషి.. ఓ ఇంగ్లీష్ మ్యాగజైన్ పై దర్శ నమిచ్చారు. ఫిల్మ్ ఫేర్ మ్యాగజైన్ కవర్ పేజీపై సందడి చేశారు. ఆ ఫొటోను మేకర్స్.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ జోడీతో ఈ లవ్ మంత్ మరింత మంత్రముగ్ధులను చేస్తుందంటూ ట్వీట్ చేశారు. వరుణ్ తేజ్ స్టైలిష్ బ్లాక్ షూట్ లో కనిపించగా, మానుషి బ్లాక్ కలర్ మోడ్రన్ డ్రెస్ లో అట్రాక్ట్ చేస్తోంది. కవర్ పేజీపై ఇద్దరూ అదరగొట్టేశారంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# ముంబై సులువుగా..



బెంగళూరు: అమేలియా కెర్ (31, 4/17) ఆల్‌రౌండ్ షోకు హర్మన్‌ప్రీత్ కౌర్ (41 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 46 నాటౌట్) నిలకడైన ప్రదర్శన తోడవడంతో.. డబ్ల్యూపీఎల్‌లో ముంబై ఇండియన్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్లతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. తొలుత గుజరాత్ 20 ఓవర్లలో 126/9 స్కోరు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు విఫలమైనా.. తనూజ (28), కేథరిన్ బ్రైస్ (25 నాటౌట్) 8వ వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యంతో జట్టుకు గౌరవప్రద స్కోరు అందించారు. బెత్ మూనీ (24) రాణించింది. షబ్నిం ఇస్మాయిల్ 3 వికెట్లు పడగొట్టింది. ఛేదనలో ముంబై 18.1 ఓవర్లలో 5 వికెట్లకు 129 పరుగులు చేసి గెలిచింది. తనూజ 2 వికెట్లు తీసింది. ఓపెనర్లు యాస్తిక (7), మాథ్యూస్ (7) వెంటనే వెనుదిరిగినా, సివర్ బ్రంట్ (22)కు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సహకారం అందించడంతో పవర్‌ప్లే ముగిసేసరికి ముంబై 39/2తో నిలిచింది. అయితే, స్కోరు వేగం పుంజుకొంటున్న సమయంలో బ్రంట్ రనౌటవడంతో.. మూడో వికెట్‌కు 28 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో హర్మన్, కెర్ ధాటిగా ఆడుతూ నాలుగో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు ముంగిట నిలిపారు. అమేలియాను తహూహు ఎల్బీ చేసినా.. తుదికంటా నిలిచి హర్మన్ మరో 11 బంతులు మిగిలుండగానే మ్యాచ్‌ను ఫినిష్ చేసింది. కెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది.

# అదిగదిగో సిరీస్

## భారత్ లక్ష్యం 192
## ప్రస్తుతం 40/0
## ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145
## అశ్విన్‌కు 5, కుల్దీపనకు 4 వికెట్లు
## భారత్ రెండో ఇన్నింగ్స్ 307
## ధ్రువ్ జురెల్ శతకం మిస్



రాంచీ: భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టెస్టు అనూహ్య మలుపులతో సాగుతోంది. తొలి రెండు రోజులు వెనుకబడిన టీమిండియా.. ఆదివారం జూలు విదిల్చి, మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తెచ్చుకుంది. ధ్రువ్ జురెల్ (90) అసామాన్య బ్యాటింగ్‌తో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లండ్‌కు కేవలం 46 పరుగుల ఆధిక్యమే దక్కింది. ఆ తర్వాత బజ్‌బాల్ ఆటతో భారీ లక్ష్యాన్ని అతిథ్య జట్టు ముందుంచాలనుకున్న ఇంగ్లండ్ ఆశలకు స్పిన్ ద్వయం అశ్విన్ (5/51), కుల్దీప్ (4/22) బ్రేకులు వేసింది. దీంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 53.5 ఓవర్లలో 145 పరుగులకే పరిమితమైంది. క్రాలే (60), బెయిర్‌స్టో (30) మాత్రమే ఆకట్టుకున్నారు. ఆ తర్వాత 192 పరుగుల ఛేదన బరిలోకి దిగిన భారత్ మూడో రోజు ముగిసేసరికి 8 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 40 రన్స్ చేసింది. ఓపెనర్లు రోహిత్ (24), జైస్వాల్ (16) క్రీజులో ఉండగా.. జట్టు సిరీస్ విజయానికి 152 పరుగుల దూరంలో ఉంది. ఆటకు ఇంకా రెండు రోజుల సమయం ఉండగా, చేతిలో పది వికెట్లున్న భారత్‌వైపే గెలుపు కనిపిస్తోంది.

జురెల్ పోరాటం: ఓవర్‌నైట్ స్కోరు 219/7తో ఆట ప్రారంభించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌కు మరో 88 పరుగులు జోడించడం విశేషం. కీపర్ జురెల్ తానాడుతున్న రెండో టెస్టులోనే పరిణతి చూపాడు. 96 బంతుల్లో 50 పరుగులు సాధించాక ఆటలో వేగం పెంచాడు. స్పిన్నర్లు బషీర్, హార్ట్‌లీ బంతులను సులువుగా ఆడేశాడు. 59 రన్స్ దగ్గర అతడిచ్చిన క్యాచ్‌ను రాబిన్సన్ వదిలేయగా, బషీర్ ఓవర్‌లో వరుసగా 4,6తో 90 రన్స్‌కు చేరువై సెంచరీ ఖాయమనిపించాడు. కానీ హార్ట్‌లీ అతడి ఆశలకు బ్రేక్ వేసి భారత్ ఇన్నింగ్స్‌ను కూడా ముగించాడు. అద్భుత సహకారమందించిన కుల్దీప్ (131 బంతుల్లో 28)తో కలిసి ఎనిమిదో వికెట్‌కు 76 రన్స్ జోడించిన జురెల్.. ఆకాశ్ (9)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 40 రన్స్ జత చేయడంతో స్కోరు 300 దాటింది.

స్పిన్‌కు దాసోహం: జురెల్ ఇన్నింగ్స్‌తో తమ ఆధిక్యం తగ్గినా ఇంగ్లండ్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌ను వేగంగా ఆడాలని చూశారు. కానీ భారత స్పిన్నర్లు వారిని చెడుగుడు ఆడేశారు. అశ్విన్, కుల్దీపల ముప్పేట ధాటికి 25 పరుగుల వ్యవధిలోనే చివరి 6 వికెట్లను జట్టు కోల్పోయింది. ఓపెనర్ క్రాలే మాత్రమే ఆకట్టుకున్నాడు. కొత్త బంతితో అశ్విన్ మాయ చేస్తూ ఇంగ్లండ్ నడ్డి విరిచాడు. డకెట్ (15), పోప్ (0)లను ఐదో ఓవర్‌లోనే వరుస బంతుల్లో అవుట్ చేసిన అశ్విన్..కాసేపటికే రూట్ (11) పనిబట్టాడు. అటు కుల్దీప్ దాడికి క్రాలే, స్టోక్స్ (4) పెవిలియన్ చేరడంతో రెండోసెషన్‌లోనే జట్టు 5 వికెట్లు కోల్పోయింది. బెయిర్‌స్టో దీటుగా ఆడినట్టు కనిపించినా అతడిని ఆఖరిసెషన్ ఆరంభంలోనే జడేజా అవుట్ చేశాడు. ఆ తర్వాత అశ్విన్, కుల్దీప్ మిగిలిన 4 వికెట్లను పంచుకోవడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ ముగిసింది.

**ఆంధ్ర లక్ష్యం 170**

**ప్రస్తుతం 95/4 మధ్యప్రదేశ్‌తో రంజీ**

ఇండోర్: బౌలర్ల ఆధిపత్యం సాగుతున్న నేపథ్యంలో.. ఆంధ్ర, మధ్యప్రదేశ్ మధ్య జరుగుతున్న రంజీ క్వార్టర్స్ మ్యాచ్ రసవత్తరంగా మారింది. ఎంపీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా.. మూడో రోజు ఆదివారం ఆట ముగిసేసరికి ఆంధ్ర రెండో ఇన్నింగ్స్‌లో 95/4 స్కోరు చేసింది. విజయానికి ఇంకా 75 పరుగుల దూరంలో ఉండగా.. చేతిలో 6 వికెట్లున్నాయి. విహారి (43), కర్ణ్ షిండే (5) క్రీజులో ఉన్నారు. కాగా, ఆంధ్ర బౌలర్లు నితీష్ (4/28), శశికాంత్ (3/20), లలి త్ (3/20) విజృంభించడంతో.. ఓవర్‌నైట్ స్కోరు 21/0తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన మధ్యప్రదేశ్ 107 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ 62 రన్స్‌తో కలిపి ఎంపీ ఆధిక్యం మొత్తం 169 పరుగులకు చేరింది. తొలి ఇన్నింగ్స్‌లో ఎంపీ 234, ఆంధ్ర 172 రన్స్ చేశాయి.

**4 గంటలు.. 140 ఓవర్లు**

టెస్టుల్లో సరైన కీపర్ కోసం చూస్తున్న టీమిండియాకు ధ్రువ్ జురెల్ రూపంలో సమాధానం లభించినట్టయ్యింది. ఆడుతోంది రెండో టెస్టులోనైనా తన బ్యాటింగ్‌లో సాధికారత చూసిన మాజీలు, విశ్లేషకులు కూడా అబ్బురపడుతున్నారు. ఏకంగా అతడిని ధోనీతోనే పోలుస్తున్నారు. జట్టు విపత్కర పరిస్థితిలో ఉన్నప్పటికీ ఒత్తిడిని దరి చేరనీయకుండా టెయిలెండర్ల ఆసరాతో సాగించిన పోరాటం అపూర్వం. తద్వారానే భారత్ ఒక్కసారిగా ఈ టెస్టును శాసించే స్థితికి చేరింది. తొలి శతకాన్ని మిస్ చేసుకున్నా అప్పటికే ఇంగ్లండ్ ఆధిక్యాన్ని నామమాత్రం చేయడంలో విజయం సాధించాడు. అయితే ఈ ట్రాక్‌పై స్పిన్నర్లు బషీర్, హార్ట్‌లీని సులువుగా ఆడడం వెనుక అతడి కఠోర శ్రమ కూడా దాగి ఉంది. టెస్టు అరంగేట్రానికి ముందు టాలెగావ్‌లోని రాజస్థాన్ రాయల్స్ హెచ్‌పీసీ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. అక్కడ ఒకే రోజులో 140 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేశాడట. విభిన్న స్పిన్ ట్రాక్‌లపై 4 గంటలపాటు ఏకధాటిగా బౌలర్లను ఎదుర్కొన్నాడట. ఇక, కార్గిల్ వార్‌లో పాల్గొన్న అనుభవమున్న తండ్రి మాదిరే.. తనయుడు జురెల్ కూడా అలాంటి మొక్కవోని పోరాటంతోనే ఇప్పుడు జట్టును ఆదుకోవడం విశేషం.

**నాన్నకు సెల్యూట్**

ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన భారత వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ నాలుగో టెస్టులో విలువైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అయితే మూడో రోజు ఆటలో కెరీర్‌లో తొలి అర్ధసెంచరీ చేశాక కూడా తను పెద్దగా సంబరాలు చేసుకోలేదు. కానీ తన తండ్రికి గౌరవంగా సెల్యూట్ చేయడం కనిపించింది. ఆ సమయంలో తను అలా ఎందుకు చేశాడో ఎవరికీ అర్థం కాలేదు. స్కోరుబోర్డు

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 353బీ భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) బషీర్ 73బీ రోహిత్ (సి) ఫోక్స్ (బి) అండర్సన్ 2బీ గిల్ (ఎల్బీ) బషీర్ 38బీ రజత్ (ఎల్బీ) బషీర్ 17బీ జడేజా (సి) పోప్ (బి) బషీర్ 12బీ సర్ఫరాజ్ (సి) రూట్ (బి) హార్ట్‌లీ 14బీ జురెల్ (బి) హార్ట్‌లీ 90బీ అశ్విన్ (ఎల్బీ) హార్ట్‌లీ 1బీ కుల్దీప్ (బి) అండర్సన్ 28బీ ఆకాశ్ (ఎల్బీ) బషీర్ 9బీ సిరాజ్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు: 23బీ మొత్తం: 103.2 ఓవర్లలో 307 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-4, 2-86, 3-112, 4-130, 5-161, 6-171, 7-177, 8-253, 9-293, 10-307. బౌలింగ్: అండర్సన్ 18-4-48-2బీ రాబిన్సన్ 13-0-54-0బీ బషీర్ 44-8-119-5బీ హార్ట్‌లీ 27.2-6-68-3బీ రూట్ 1-0-1-0.ంగ్లండ్

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న చత్తీస్గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి...





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 25/ అక్షరం న్యూస్ :**

రాముల వారి దర్శనానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులను దేవస్థానం ఈవో మరియు అర్చక స్వాములు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చక స్వాములు ముఖ్యమంత్రి వర్యులుకు వరి వట్టం కట్టిన అనంతరం బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించిన అనంతరం ఈవో రమాదేవి స్వామివారి పట్టు వస్త్రాలు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఏఈఓ శ్రవణ్ కుమార్, భద్రాచలం డివిజన్ బిజెపికి చెందిన ప్రజాప్రతినిధులు అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు....

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండలంలోని స్తంభంపెల్లి గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామీ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున నిర్వహించిన స్వామి వార్ల రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పగిడిద్దరాజు తిరుగువారం జాతర ఈనెల 28 నుంచి ప్రారంభం




మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్)ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర శ్రీ మేడారం సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజు తిరుగు జాతర ఈ నెల 28నుండి మూడు రోజులు గంగారం మండలం పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో జరుగునని ఆలయ ప్రధాన పూజారి పెనుక రాజేశ్వర్ తెలిపారు. ఆదివారం ఓ ప్రకటనలో పెనుక రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఆదివాసీల ఆరాధ్యదైవం సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మేడారంలో జరుగు సమ్మక్క సారలమ్మ మహా జాతర కి స్వామి పునుగొండ్ల నుండి బయలుదేరి మేడారంలో సమ్మక్కతో వివాహం జరిగి మూడు రోజుల జాతర అనంతరం పునుగొండ్ల చేరుకొని నాగవెల్లి జాతర మూడు రోజులు నిర్వహిస్తారు మొదటి రోజు 28న బుధవారం ఉపవాసం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం నుండి దేవుని వనం తెచ్చుట రెండవరోజు స్వామి వారిని అమ్మ వారిని గంగా స్నానం చేయించి ఊరేగింపు చేయడం జరుగుతుంది మూడో రోజు మొక్కులు అప్పగించి జనంలోనుంచి వనం ప్రవేశం జరుగుతుంది మూడు రోజులు పూనుగోండ్ల లో జరుగు పగిడిద్దరాజు జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో ప్రధాన పూజారులు పెనుక సురేందర్ పురుషోత్తం రామస్వామి రాహుల్ (పజలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోడీనే పీఎం

- 17 ఎంపీ సీట్లు గెలిపించి బహుమతిగా ఇద్దాం
- విజయ సంకల్ప యాత్రలో ఛత్తీస్ గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఫిబ్రవరి 25/ అక్షరం న్యూస్ : మూడవసారి కూడా మోడీని పీఎం చేద్దాం అని చత్తీస్ఘడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి అన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఆ కాలం మొత్తం స్కాముల మయం అని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ గిరిజనులకు అత్యున్నత స్థానం కల్పిస్తున్నారని, ద్రౌపది ముర్ము గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బీజేపీ దేనని అన్నారు. తాను కూడా ఆదివాసీ బిడ్డనేనని తెలిపారు. ముద్ర, జన్ ధన్, వైకుంఠ ధామం, ఉజ్వల జ్యోతిలాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు దేశంలోని అన్ని గ్రామాలలో అమలు అవుతున్నాయని అన్నారు. తెలంగాణ లోని 17 పార్లమెంట్ స్థానాలు గెలిచి మోదీకి బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి పుణ్య క్షేత్రాన్ని గత ప్రభుత్వం విస్మరిస్తే.. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం 47 కోట్లు నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. భద్రాద్రిని మరో అయోధ్య చేయడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,రామాయణం సర్క్యూట్ లో భద్రాద్రిని చేర్చనున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రంలో అధికారంలోకి వస్తే ఇస్తానని అంటున్నారని, వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు... ఆరు గ్యారెంటీలు ఇచ్చేది లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ధర్మారావు, కాకతీయ సామ్రాజ్య వారసులు కమల్ చంద్ బంజ్ దేవ్, సన్నే ఉదయ్ ప్రతాప్, రంగా కిరణ్, కుంజా ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంధు శారద తృతీయ వర్ధంతి




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 25/ అక్షరం న్యూస్ : ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు భార్య స్వర్గీయ బంధు శారద తృతీయ వర్ధంతి సందర్భంగా. 25 . 02.2024న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శారద తృతీయ వర్ధంతి సందర్భంగా కీర్తిశేషులు శ్రీమతి బంధు శారద చిత్రపటానికి ఆల్ పెన్షనర్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగు ల్ల నాగేశ్వరరావు. భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ నారాయణ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పెన్షనర్లు చిత్రపటానికిపూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.జరిగిన సమావేశం బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు ఎంవి ఎస్ నారాయణ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి. ఎస్ రాజబాబు మాట్లాడుతూ శారద ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనేదని రామాలయం మరియు తాత గుడిసెంటర్లోని ఆంజనేయస్వామి గుడి వద్ద విష్ణు పారాయణం. హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమాలలో పాల్గొనేవారని అన్నారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ నాలం సత్యనారాయణ. సుబ్బయ్య చౌదరి. ఎస్ రాజబాబు. జి మురళీకృష్ణ. ఎం కిషన్ రావు. బంధు నరసింహారావు. చుక్కా రాంబాబు. ఐ వి సత్య నారాయణ. వి రాంబాబు. వీరభద్ర రావు. బి జె ఎల్ పి దాస్. కుటుంబ సభ్యులు కాలినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటాలకే తప్ప.. ఆచరణ లేదు.!

- రోడ్లు పూర్తయ్యేదెప్పుడు...?
- కోట్ల రూపాయలు వృథా అయినట్లేనా...? ?
- అధికారుల పట్టింపేది...??






మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 25/అక్షరం న్యూస్:-ఎన్నికల ముందు గత ప్రభుత్వం చేసిన ఆర్భాటాలు.. చూస్తే.. ముక్కున వేలేసుకునే పరిస్థితి ఔరా అనుకోవాల్సిందే.హాడావుడిగా.. ఉరికి ఉరికి వేసిన అడుగులు.. ఆకరికి అడ్డం పడేసాయి అన్నట్లు... గత బీఆర్ఎస్ పార్టీ పదవి దిగే ముందు చేసిన ఆర్భాటం కూడా అచ్చం అట్లాంటిదే.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మాజీ ఎమ్మెల్యే చేసిన పనులు చూసి బిత్తరపోవాల్సిందేనా... ? ఎన్నికల ముందు ప్రజలను మాయ చేసేందుకు... అభివృద్ధికి మారు పేరు మేమే అన్న పేరు ప్రఖ్యాతులు తెచ్చుకునేందుకు.. చిట్టచివరణ తహతహలాడారు అనడానికి అచ్చం తార్కానం కేసముద్రంలో స్థాపించిన శిలాఫలాకాలే చెప్తాయి.గత ప్రభుత్వ హాయంలో... ఐటీడీఏ నిధుల నుంచి తోలుత రూ.10కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు అయ్యాయి.వాటిని వినియోగించేందుకు ఆర్భాటంగా శిలాఫలాకాలు వేసారు.రేపు,ఎల్లుండి.. రహదారులు నిర్మిస్తాం,తారు రోడ్లు వేస్తాం అన్నట్టుగా శంకుస్థాపనలు చేసి వదిలేసారు.ఇక ఎన్నికలు మరికొన్ని రోజులు ఉండగా.. మరో రూ. 17 కోట్ల మేర ఐటిడిఎ నిధులు మంజూరు అయ్యాయి.వీటిని ఎందుకు పోగొట్టాలి అని చెప్పేసి.. ఉరికి ఉరికి మండల పరిధిలోని అనేక ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారు.అయితే.. అభివృద్ధి పనులకేగా.. శంకుస్థాపనలు చేసింది.. ఎందుకు తప్పుపడుతున్నారు అని మీరు అనుకోవచ్చు.కానీ... అసలు తతంగం ఇక్కడే ఉంది.రెండు దఫాలుగా శంకుస్థాపనలు చేసిన శిలాఫకాలు కూలిపోయే పరిస్థితి వచ్చింది కానీ.. రోడ్లు నిర్మాణాలు కాలే. ఏ పనుల కోసమైతే.. ప్రారంభోత్సవాలు ఆర్భాటంగా చేసారో.. ఆ పనులను కేసముద్రం మండలం లోని శాంక్షన్ అయిన ఏ గ్రామాలలో ఎక్కడా మొదలు పెట్టలేదు.గ్రావెల్ వేసి.. కంకర పోసి.. నేర్పించడంతోనే సరిపెట్టారు కానీ.. కాంక్రీట్ వేసి.. రోడ్డు వేయడం, తారు రోడ్డు నిర్మాణం చేయడాలు జరగలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.. ? లేక గత ప్రభుత్వ వైఫల్యామా అని ప్రశ్నలు లేవనెత్తుతు న్నాయి. ఉన్నతాధికారులు.. ఎందుకు ఈ అభివృద్ధి పనులపై శ్రద్ధ చూపడం లేదు అనేది విస్మయాన్ని కలిగిస్తుంది. ఇక చేసిన అడపా తడపా పనుల వల్ల.. ప్రయాణికులు.. ఆయా ప్రాంతాల్లో ప్రయాణాలు చేయాలంటే.. నరకాన్ని అనుభవిస్తున్నారు.రాత్రి సమయంలో.. మాత్రం.. అనేక మంది ప్రయాణికులు ఆ మార్గాల గుండా ప్రయాణించినప్పుడు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.కంకర ఉన్న కారణంగా.. తీవ్రంగా గాయాలపాలై.. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.దీంతో.. గత ప్రభుత్వం.. ఆర్భాటాలకు,ఆడంబరాలకు పోయి.. నేడు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు.ఐటీడీఏ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించడంలో నాటి పాలకులు.. అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు.కంకర పోసి రోడ్డును వేయడం మరిచారంటూ స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. ఐటీడీఏ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలనే పనులలో జాప్యం జరుగుతుందంటూ పలువురు విమర్శిస్తున్నారు .నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు రోడ్డును నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి కానీ అందుకు విరుద్ధంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి మరో రెండు పర్యాయాలైన రోడ్లు పూర్తవ్వవేమో అని అయోమయంలో జనాలు ఉన్నారని మేధావులు అంటున్నారు.ఇప్పటికైనా.. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్.. శ్రద్ధ చూపి.. పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.ఎక్కడ పనులు ఆగిపోయాయో ఆరా తీసి.. తక్షణమే చర్యలు తీసుకోని... మరిన్ని ప్రమాదాలు జరిగకుండ అరికట్టేలా అధికారులను ఆదేశించాలన్నారు.ప్రజల సౌకర్యార్థం సాంక్షన్ అయిన పనులను ఎమ్మెల్యే పూర్తిచేసేలా అధికారులను వారిస్తారా లేదో వేచి చూడాల్సిందే మరి.

# మాజీ అడిషనల్ డీసీపీ బోస్‌పై హవేలీ స్టేషన్‌లో కేసు నమోదు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి25 /అక్షరం న్యూస్ :/

ఖమ్మం నగరంలో స్థానిక శ్రీరామ్ హిల్స్ నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ విషయంలో మాజీ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ పై కేసు నమోదు అయింది. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపట్టడంతో ఆగ్రహించిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి ఇచ్చిన ఫిర్యాదుతో హవేలీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. అనుమతులు పొందిన దానికి భిన్నంగా భవన నిర్మాణం చేపట్టారని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టారని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో సుభాష్ చంద్రబోస్ ఆయన భార్య కుమారుడు తో సహా మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కేసు నమోదైన వారిలో అత్తులూరి వివేక్ చౌదరి సుభాష్ చంద్రబోస్ సీత ఉన్నారు. చీటింగ్ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వరరావు దశదిన కార్యక్రమానికి హాజరైన మంత్రి తుమ్మల...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 25/ అక్షరం న్యూస్ :/

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోదరుడి మల్లు వెంకటేశ్వరరావు దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగడ సానుభూతిని తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం వెంకటేశ్వరరావు సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై మల్లన్న ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 25/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలను మల్లన్న స్వామి రక్షించాలని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఆదివారం కోకాపేట్ గ్రామంలో మల్లన్న జాతరకు ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ మల్లేష్, కౌన్సిలర్ జీ.శివారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు మల్లన్న ఆశీస్సులతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయం ప్రాంగణం మొత్తం మల్లన్న నామస్మరణతో మార్మోగింది.ఆలయ కమిటీ ప్రతినిధులు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు నర్సింహా, పార్టీ నాయకులు హరిశంకర్, గణేష్, విశ్వనాథ్, రాము, మల్లేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ ను శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత దోపిడీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వనికి గ్రామ సర్పంచుల జీవితాలు ఆగమై వారి ఆస్తులను పనంగా పెట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ), జెడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, ఆకునూరి బాలరాజు, నాయకులు శ్రీకాంత్ గౌడ్, పొన్నాల పరశురాములు, ఆరేపల్లి బాలు, శ్రీరాం గౌడ్, గంభీరావుపేట ప్రశాంత్, అల్లం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

- **క్రీడా పోటీలతో స్నేహభావం:**
- **తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 25 /అక్షరం న్యూస్ :/

స్థానిక కరుణగిరి సమీపంలోని మైదానంలో రెండు వారాలుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ స్థాయి పీ ఎస్ ఆర్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగియగా విజేతలకు బహుమతులను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రదానం చేశారు. హోరాహోరీ గా సాగిన ఫైనల్ మ్యాచ్ లో పెద్ద తండా జట్టు ఈ టోర్నీ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతిని పీ ఎస్ ఆర్ కరుణగిరి జట్టు దక్కించుకుంది. ఇక మూడో స్థానంలో సాయి నగర్ వికలాంగుల కాలనీ నిలవగా ఈ జట్ల క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన వారికి కూడా సీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ..

మాట్లాడుతూ..

ఇలాంటి పోటీల ద్వారా మంచి స్నేహ భావం ఏర్పడుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కాస్త సమయం క్రీడలకు వెచ్చిస్తే మానసిక ఉల్లాసం తో పాటు క్రీడా స్ఫూర్తి అలవడుతుందని అన్నారు. పీ ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీకి మంచి స్పందన వచ్చిందని, ఎక్కువ సంఖ్యలో జట్లు తరలిరావడం హర్షణీయం అని అన్నారు.

**ఏనుగు మహేష్ కు అభినందన..**

ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏనుగు మహేష్ ఈ పోటీలను విజయవంతం చేశారని తుంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు. మహేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పోటీలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి చావా శివరామకృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు భుజంగ రెడ్డి బానోతు హరినాయక్ మద్ది వీరారెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్, కొర్లకుంట శీనయ్య మద్ది కిశోర్ రెడ్డి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కొండం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలపై కాల్పులు అమానుషం

- **కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి**
- **సీఎంగా మోడీ మాటలు.. పీఎంగా ఆచరించట్లే.**
- **స్వామినాథన్ సిఫారసుల అమలుతోనే భారతరత్నకు సార్ధకత.**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 25 /అక్షరం న్యూస్ :/ఢిల్లీలో రైతుల ఆందోళనకు మద్దతుగా సిపిఎం జిల్లా ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అన్నదాతలపై మోడీ ప్రభుత్వం కాల్పులు అమానుషమని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంఎస్పీ పై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన నాడు గుజరాత్ సీఎం నరేంద్ర మోడీ నేడు ప్రధానమంత్రిగా ఆ కమిటీ సూచనలను ఆచరణలో పెట్టడం లేదని విమర్శించారు. స్వామినాథన్ సిఫారసుల అమలుతోనే ఆయనకిచ్చిన భారతరత్నకు సార్ధకత చేకూరుతుందని స్వయంగా ఆయన కుమార్తె మధుర వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. ధాన్యాలు పప్పులు నూనె గింజలు వాణిజ్య తదితర 23 రకాల పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నా మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. నీతి ఆయోగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్న స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా ఆయన మరణానంతరం భారతరత్న ఇవ్వడం అవార్డుకు సార్ధకత చేకూరినట్లు కాదని పేర్కొన్నారు. వాస్తవ ధరకు కౌలు, పెట్టుబడి శ్రమ ప్రకృతి వైపరీత్యాలు విపత్తులు వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని మొత్తం ఖర్చుపై 50 శాతం అదనంగా ఎంఎస్పీ నిర్ధారించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలనే ఆరు డిమాండ్ల సాధన కోసం రైతులు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. భూసేకరణ చట్టం- 2013 ను సైతం మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ విలువైన పంట భూములను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆరోపించారు. పెసా 1/70 చట్టాలను కూడా తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. ఢిల్లీలో రైతుల ఆందోళనలకు మద్దతుగా నిర్వహించే ఉద్యమాలకు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు బుగ్గవీటి సరళ బండి రమేష్ వై.విక్రం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



- **ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో**
- **వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం.**
- **బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.**

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి24/అక్షరం న్యూస్:-మండల పరిధిలోజోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ లో శనివారం నా అయిజ మున్సిపాలిటీలో కాకతీయ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలనా దినోత్సవం లో భాగంగా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అయిజ ఎస్సై విచ్చేయడం జరిగింది.

విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు. బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా మోక్షిత,డిఈఓ శిరీష , ఎంఈఓ,వెన్నెల, కరస్పాండెంట్ గా కీర్తన,ప్రిన్సిపల్ గా అఖిల మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై బొగ్గు రవాణా రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ప్రగతి నగర్ కు చెందిన పస్తం అశోక్ 27 సంవత్సరాలు అనే యువకుడికి వివాహమై తన భార్యతో మనస్పర్ధలు వచ్చి విడివిడిగా ఉంటూ తాగుడికి బానిసై తేదీ శనివారం సాయంత్రం సమయంలో మద్యం మత్తులో జీవితం పై విరక్తి చెంది చైతన్యపురి కాలనీ శివారులో ఎఫ్ సి ఐ నుండి ఎన్టిపిసి రామగుండం వైపు వెళ్ళు రైల్వే ట్రాక్ పై బొగ్గు రవాణా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోగా రెండు ముక్కలై అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి ఒక కూతురు 4 సంవత్సరాలు సంతానం కలదు.మృతుడి సోదరుడు పస్తం సారయ్య ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్సై టి. ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధిని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- సింగరేణి ఆధ్వర్యంలోనే కొత్త గనుల ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది... అభివృద్ధి చేస్తాం
- తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మిగులు విద్యుత్ ను సాధిస్తాం
- 6 గ్యారెంటీ లను అమలు చేసి తిరుతాం , అందులో రెండు ప్రమాణ స్వీకారం రోజు చేసాం ,27న మరో రెండు చేస్తున్నాం
- సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించేందుకు ఒప్పందం చేస్తోంది
- తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది
- త్వరలో నూతన విద్యుత్ పాలసీని ప్రకటిస్తాం డిప్యూటీ సీఎం : భట్టి విక్రమార్క మల్లు




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి. 25/

అక్షరం న్యూస్‌బీ సింగరేణి సంస్థ అభివృద్ధిని, కార్మికుల సంక్షేమాన్ని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆరోపించారు. ఆదివారం కొత్తగూడెం పట్టణ రామవరంలో ఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం రామవరం సోలార్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అపార అనుభవం ఉన్న అధికారి బలరాం నాయక్ ను సింగరేణి సిఎండి గా నియమించడం శుభపరిణామమని ,సింగరేణి కాలరీస్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికమని,ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ,అధికారులకు కార్మికులకు మంత్రి అభినందనలు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీలోని లాభాల పంటను తప్పనిసరిగా కార్మికులకు పంచుతామని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగులు తగ్గడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమని, సంక్షేమ రాజ్యంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగ అవకాశాలు జీవన పరిస్థితులు మెరుగవ్వడానికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించే బాధ్యతతో పనిచేస్తున్నదని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా జరుగుతున్న శ్రమ దోపిడి నివారించాలని, స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్న కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానన్నారు. సింగరేణి సంస్థలో ఇక ముందు శ్రమ దోపిడిని ఉపేక్షించబోమని , గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మినిమం వేజెస్ పై ఎలాంటి సమీక్ష చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయారని , సీఎల్పీ లీడర్ గా నేను అనేక మార్లు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిన ఫలితంగా కార్మికులకు తీవ్రంగా నష్టం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మినిమం వేజెస్ పై రివ్యూ మొదలుపెట్టామని, సిఎల్పీ లీడర్ గా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా అనేక బొగ్గు బావులను సందర్శించినప్పుడు సింగరేణి సంస్థ లో పనిచేసే రెగ్యులర్ కార్మికుడు వాచ్మెన్ కు రూ.46 వేలు వేతనం పొందుతుండగా , ప్రైవేట్ ఏజెన్సీలో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికుడు రూ11,500 మాత్రమే వేతనం పొందుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దళారుల దోపిడి వల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆ సందర్భంగా గ్రహించాను. ఇక ముందు ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని కార్మికులకు నష్టం రాకుండా చూస్తానన్నారు.

## ప్రభుత్వ ఏర్పడిన పది రోజుల్లోనే 441 మందికి సింగరేణి సంస్థలో ఉద్యోగాలు


సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలని ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్కులర్ జారీ చేశామని ,ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే 441 మందికి సింగరేణి సంస్థలో ఉద్యోగాలు ఇచ్చామని,రెండు రోజుల క్రితం 464 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అన్నారు. కారుణ్య నియామకాల కోసం అభ్యర్థుల వయసు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని, సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ,ఒక్క బొగ్గు బ్లాక్ ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వదులుకోదని స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో గత సంవత్సరం 67 మిలియన్ టన్నుల బొగ్గుని ఉత్పత్తి చేయగా ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల బొగ్గులు ఉత్పత్తి చేస్తోందని ,రాబోయే కాలంలో సింగరేణి సంస్థ 90 నుంచి 100 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి కావలసిన ప్రణాళికలు తయారు చేయాలన్నారు.

నైని, తాడిచర్ల కొయ్యగూడెం, రాంపురం, బొగ్గు గనుల బ్లాకులను ఎట్టి పరిస్థితుల్లో సింగరేణి సంస్థ వదులుకోదని స్పష్టం చేశారు.

## గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టాయని, అతి తక్కువ ధరకు విద్యుత్తును వినియోగదారులకు అందిస్తున్నారని, మారుతున్న కాలమాన పరిస్థితులను అంది పుచ్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నదని, కొత్తగూడెంలో ప్రారంభించిన 10.5 సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభంతో ఈ కార్యక్రమం ఇక్కడితో ఆగిపోదని, సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న అన్ని ప్రదేశాల్లో సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు తయారీ పాలసీ లేకపోవడం వల్ల గత పది సంవత్సరాలు రాష్ట్రానికి తీవ్రంగా నష్టం జరిగిందని,పునరుత్పాదక విద్యుత్తు తయారీ పై కొత్త పాలసీ తయారీ చేయాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, త్వరలో నూతన పాలసీని ప్రకటిస్తామని వెల్లడిస్తున్నామన్నారు.సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ ప్రాంతాల్లో ఉన్న జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్, ఓబి లపై సౌర విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామని, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి పెద్ద ఎత్తున సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ తయారు చేసిన ప్రణాళికల వల్ల సంస్థకు అదనపు ఆదాయం రావడంతో పాటు ఆ సంస్థ కొత్త ఓరవడిలోకి దూసుకెళ్తున్నదని అన్నారు. భారీ, మధ్య తరహ సాగునీటి ప్రాజెక్టులు, మెయిన్ కెనాల్స్ బండ్స్ పై సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు ఈ ప్రభుత్వం తయారు చేస్తున్నదని, ఎస్ ఆర్ ఎస్ పి నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తుందనిజ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక విద్యుత్తు ఉత్పత్తి తయారు చేసే ప్లాంటును ప్రారంభించకుండా ఎక్కడి నుంచి కరెంటు తెచ్చి ఇచ్చార అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ తెలంగాణ రాష్ట్రానికి గుదిబండగా మారిందని,మిగులు కరెంటు గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులందరూ అంకురిత దీక్షతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.









## ప్రకటించిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈనెల 27న చేవెళ్ల బహిరంగ సభలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్తును అందించే పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. మార్చి నెలలో వినియోగదారులు 200 యూనిట్ల వరకు ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని ,ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. త్వరలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించే పథకాన్ని తిరిగి తీసుకువస్తామని,సింగరేణి సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికులకు, ఉద్యోగులకు మొత్తం 43 వేల మందికి కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభిస్తున్నామన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పథకాన్ని గొప్ప కానుకగా అందిస్తున్నామని అన్నారు .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు సాంబశివరావు, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, మట్ట రాగమయి, పాయం వెంకటేశ్వర్లు,జారే ఆదినారాయణ, కలెక్టర్ ప్రియాంక అల, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎండీ బలరాం, భద్రాద్రి జెడ్పీ చైర్మన్ చంద్ర శేఖర్ రావు ఐఎన్టియుసి సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ తదితర జిల్లా నేతలు, కార్మిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాళికాబద్ధంగా కోల్ బెల్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.

సింగరేణి మనుగడ, కోల్ బెల్టు ప్రాంతాల అభివృద్ధికోసం ప్రతిపాదనలో ఉన్న నూతన భూగర్భ బొగ్గుబావులను ఏర్పాటు చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. రామవరం ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కును కలిసి వినతిపత్రాలు అందించారు. అనంతరం ప్లాంట్ ప్రారంభోత్సవ సభలో కోసంనేని మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తిలో అపార అనుభవం వున్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులు అప్పగించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని, ఇక్కడి బొగ్గు నిక్షేపాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగంగా టెండర్లు ఆహ్వానిస్తున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేసేందుకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని బలోపేతం చేసేందుకు చెర్యలు చేపట్టాలని, అదనంగా మరో ఐదు డయాలసిస్ యంత్రాలని మంజూరి చేసేందుకు చొరవ తీసుకోవాలని, అదేవిధంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయాలనీ కోరారు. పాల్వంచ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తలెత్తుతున్న ఇబ్బందులను అధిగమించి ఎన్నికల నిర్వహను చర్యలు చేపట్టాలని,కొత్తగూడెం ,పాల్వంచ మున్సిపాలిటీలను కార్పొరేషన్ గా తీర్చిదిద్దాలని, మున్సిపల్ పాలకవర్గం లేకపోవడం వల్ల అభివృద్ధికి అంతరాయం ఏర్పడుతోందని, యేండ్ల తరబడి ప్రత్యేకాధికారి పాలన వాళ్ళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాల్వంచ కేటీపీఎస్ విస్తరణ చేపట్టాలని తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యకు కొంత పరిస్కారం లభిస్తుందన్నారు. అందించిన వినతిపత్రాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ప్రణాళికా బద్దంగా కోల్ బెల్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా వున్నారు.





# పీ ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం..

- క్రీడా పోటీలతో స్నేహభావం..
- తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం:స్థానిక కరుణగిరి సమీపంలోని మైదానంలో రెండు వారాలుగా కొనసాగిన పాలేరు నియోజకవర్గ స్థాయి పీ ఎస్ ఆర్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగియగా..విజేతలకు బహుమతులను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రదానం చేశారు. హెూరాహెూరీ గా సాగిన ఫైనల్ మ్యాచ్ లో పెద్ద తండా జట్టు ఈ టోర్నీ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతిని పీ ఎస్ ఆర్ కరుణగిరి జట్టు దక్కించుకుంది. ఇక మూడో స్థానంలో సాయి నగర్ వికలాంగుల కాలనీ నిలవగా..ఈ జట్ల క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ సాధించిన వారికి కూడా శీల్డులు అందజేశారు.

ఈ సందర్భంగా .. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి పోటీల ద్వారా మంచి స్నేహ భావం ఏర్పడుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కాస్త సమయం క్రీడలకు వెచ్చిస్తే మానసిక ఉల్లాసం తో పాటు క్రీడా స్ఫూర్తి అలవడుతుందని అన్నారు. పీ ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీకి మంచి స్పందన వచ్చిందని, ఎక్కువ సంఖ్యలో జట్లు తరలిరావడం హర్షణీయం అని అన్నారు.

ఏనుగు మహేష్ కు అభినందన..

ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏనుగు మహేష్ ఈ పోటీలను విజయవంతం చేశారని తుంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు. మహేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పోటీలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, చావా శివరామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భుజంగ రెడ్డి, బానోతు హరినాయక్, మద్ది వీరారెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్, కొర్లకుంట శీనయ్య, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొండం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పవర్ తర్వాత లవర్ వస్తాడు..



ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్) వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ జెడ్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు నాని. ఆయన హీరోగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ లోపే మరో సినిమాకు పచ్చజెండా ఊపేశాడు నాని. వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ జెడ్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు నాని. ఆయన హీరోగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ లోపే మరో సినిమాకు పచ్చజెండా ఊపేశాడు నాని. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి కలిసి నిర్మించనున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకుడు. ప్రస్తుతం పవన్‌కల్యాణ్‌తో 'ఓజీ' చిత్రాన్ని సుజిత్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే.

ఆ సినిమా పూర్తిచేసి, నాని ప్రాజెక్ట్‌లో బిజీ కానున్నారు సుజిత్. ఈ సందర్భంగా 'ఇది సుజిత్ సినిమా.. పవర్ తర్వాత.. లవర్ వస్తాడు..' అంటూ తన ఎక్స్‌లో ట్వీట్ చేశాడు నాని. ఒక క్రూరుడు అహింసామార్గాన్ని ఆశ్రయిస్తే తదనంతరం అతని జీవితంలో ఎదురైన పరిణామాల నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

# పెండింగ్ మెస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని..




పి.డి.యస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన..

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ మెస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు ప్రభుత్వాన్ని స్థానిక ఎన్ ఎస్ పి క్యాంపునందు ధర్నాచేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు మాట్లాడుతూ

గత సంవత్సర కాలంగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, కస్తూర్బా పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్ చార్జీలు రూ.కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పులు తెచ్చి వసతి గృహాలను నిర్వహిస్తున్నారన్నారు. ఆర్థిక భారం వల్ల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించలేకపోతున్నారని గత ప్రభుత్వం పై వారు ఆవేదన వ్యక్తం చేశారు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావొస్తున్నా గత ప్రభుత్వం పాలనలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి మారకపోగా, రోజు రోజుకీ క్షీణిస్తోందని, తద్వారా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిందని వారు ఆందోళన వ్యక్తం చేశార. సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పెనుభూతంగా మారాయన్నారు. మూడు పూటల భోజనం గాను కేవలం ఒక్కో విద్యార్థికి రాష్ట్రప్రభుత్వం రూ.33 మాత్రమే ఖర్చు పెడుతుందని, నేరాలు చేసి వచ్చిన ఖైదీలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం రూ.70 ఖర్చు పెడుతోందని వాపోయారు. అంతే కాకుండా నెల నెలా ఇచ్చే కాస్మొటిక్ చార్జీలు కూడా రూ.62 మాత్రమే విద్యార్థికి అందిస్తోందని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలనీ కొత్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, సందీప్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆటుపోట్ల తర్వాత దక్కిన విజయం ఇది



ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్) 'ఈ సినిమా విడుదల విషయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విడుదలై విజయవంతంగా ప్రదర్శింపబడుతుంటే కష్టం మొత్తం దూదిపింజలా ఎగిరిపోయినట్టు అనిపిస్తుంది.

'ఈ సినిమా విడుదల విషయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విడుదలై విజయవంతంగా ప్రదర్శింపబడుతుంటే కష్టం మొత్తం దూదిపింజలా ఎగిరిపోయినట్టు అనిపిస్తుంది. అంటూ కన్నీటి పర్యంతం అయ్యారు నిర్మాత భవాని కాసుల. తను నిర్మించిన 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా' చిత్రం ఇటీవలే విడుదలైంది. అభినవ్ గోమఠం, వైశాలీరాజ్ హీరోహీరోయిన్లు. తిరుపతిరావు ఇండ్ల దర్శకుడు. ఈ సినిమా థ్యాక్స్ మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడారు. రోజురోజుకీ సినిమాకు ఆదరణ పెరుగుతున్నదని దర్శకుడు చెప్పారు. విడుదలకు ముందు కాస్తంత టెన్షన్ ఉండేదని, ఫలితం తెలిశాక రిలాక్స్‌గా ఉందని అభినవ్ గోమఠం అన్నారు.

# అంకిత భావానికి దక్కిన గౌరవం..

- ఐజేయు నేత రాంనారాయణ..
- మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్లో అభినందన కార్యక్రమం...



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం : మీడియా అకాడమీ ఛైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డి కి ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజల హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రజాపక్షం సంపాదకులు కలివికోలను శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజం శ్రీనివాసరెడ్డికి ప్రతి సందర్భంలోను అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాంనారాయణ గుర్తు చేశారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నైపుణ్య శిక్షణ తదితర విషయాలలో ఈ ప్రభుత్వం మరింత చేరువ కావాలని అందుకు ప్రెస్ అకాడమీ దోహదపడాలని రాంనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు,

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎన్. వెంకట్రావు. ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెడుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వై. మాధవరావు, మోహినుద్దీన్, నామ పురుషోత్తం, మేడి రమేష్, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, గణేష్, సుధాకర్, సత్యనారాయణ, మధులత, డిపిఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చూసినవారు క్లైమాక్స్ రివీల్ చేయొద్దు..



ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్) 'సిద్ధార్థ్‌రాయ్'కి మంచి స్పందన వస్తున్నది. నా కేరక్టరైజేషన్‌కి ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. కొత్త కథను చూడాలనుకునేవారికి మా సినిమా సరైన ఆప్షన్. చూసినవారు ట్క్లైమాక్స్‌ని రివీల్ చేయొద్దని కోరుతున్నాను.' అన్నారు హీరో దీపక్ సరోజ్. 'సిద్ధార్థ్‌రాయ్'కి మంచి స్పందన వస్తున్నది. నా కేరక్టరైజేషన్‌కి ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. కొత్త కథను చూడాలనుకునేవారికి మా సినిమా సరైన ఆప్షన్. చూసినవారు ట్క్లైమాక్స్‌ని రివీల్ చేయొద్దని కోరుతున్నాను.' అన్నారు హీరో దీపక్ సరోజ్. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'సిద్ధార్థ్ రాయ్'. తన్వి కథానాయిక. వి.యశస్వీ దర్శకుడు.జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన నిర్మాతలు. ఈ సినిమా సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఫస్టాఫ్‌కి యూత్, సెకండాఫ్‌కి పెద్దలు కనక్టవుతున్నారని, కమర్షియల్‌గా కూడా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నామని దర్శకుడు చెప్పారు. ఇంకా యూనిట్ సభ్యులు మాట్లాడారు.

## ఘనంగా దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి: పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని కొనియాడారు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పటేల్ ఆదివారం రోజున దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తా వద్ద అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి దాసరి మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఉదయం పెద్దపల్లి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా పార్టీ శ్రేణుల మధ్య వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దాసరి మనోహర్ రెడ్డి ఎల్లకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడి ఆశీర్వాదాలు వారిపైన ఎప్పుడు ఉండాలని చల్లగా చూడాలని మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్ పూదరి చంద్రశేఖర్ రేవల్లి స్వామి బెక్కం ప్రశాంత్ అంజమ్మ కనుకుర్తి కార్తీక్ కోఆప్షన్ సభ్యులు ఫాహీమ్ బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ వార్డు అధ్యక్షులు వెన్నం రవీందర్ కోట సమ్మయ్య గౌడ్ చొప్పరి అన్వేష మాజీ ఎంపీటీసీ సభ్యులు వైద శ్రీనివాస్ పార్టీ నాయకులు పల్లె మధు లవన్ కుమార్ బొంకూరి నరేందర్ బొడ్డుపల్లి రామ్మూర్తి పెరుక ప్రేమ్ కుమార్ కుక్క మనోజ్ కంది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పెద్దపల్లి జెండా చౌరస్తాలో తబ్రేజ్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వేడుకలను నిర్వహించారు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తబ్రెజ్ ఖాన్ అనంతరం వారు మాట్లాడుతూ ట్రినిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని వారు అన్నారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దాసరి మనోహర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లిలో బిఆర్ఎస్ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రమౌళి ఫాహిం డాక్టర్ అజిజ్ రఫ్ ఖాన్ అబిద్ అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాగర్ ను కలిసిన శివకోటి యాదవ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** "జన సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,ప్రముఖ సినీ నటుడు సాగర్( మొగలిరేకులు) సీరియల్ ఫేమ్ ఆర్ కే నాయుడు ఆహ్వానం మేరకు హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లినర్సంపేట నియోజవర్గ నాయకులు మేరుగు. శివ కోటి యాదవ్. తెలంగాణ జనసేన పార్టీకి సంబంధించిన పలు అంశాలు, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీలో ఎదురైన ప్రతికూల పరిస్థితులు, పరిణామాలపై చర్చలి

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాగర్ శివకోటి యాదవ్ నాయకత్వాన్ని అభినందిస్తూ నర్సంపేట నియోజకవర్గంలో తిరిగి జనసేన పార్టీ బాధ్యతలు చేపట్టి ముందుకు నడవాలని కోరడం జరిగింది.అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ అత్యంత బిజీగా ఉన్నందున సమయభావం లేకపోవడంతో ఎన్నికల అనంతరం కలిసే అవకాశం ఉంటుందని జనసేన పార్టీకి, ఇంచార్జ్ పదవికి తన రాజీనామాపై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆమోదం పెండింగ్ లో ఉందని, తన రాజీనామాపై పునరాలోచన చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా శివకోటి యాదవ్ మాట్లాడుతూ తిరిగి జనసేన పార్టీ బాధ్యతలు చేపట్టే అంశంపై నిర్ణయం తీసుకోవడానికి సమాలోచన చేసేందుకు తనకు కొద్దిరోజుల గడువు కావాలని తెలపడం జరిగింది.

## సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ యొక్క ఆశయాలను నెరవేర్చాలి

-రామగిరి ఎంపీపీ ఆరెల్లి
- ఘనంగా జయంతి వేడుక




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్:** 600 సంవత్సరాల క్రితమే అందరూ భగవంతుని చేరుకోవచ్చు అనే సందేశాన్ని ఇచ్చి విశ్వ గురువుగా మారిన సంతు రవిదాస్ మహారాజును ఈ సమాజం ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను నిర్వహించాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామం లో సంతు రవిదాస్ భక్తి మార్గ సౌత్ ఇండియా కమిటీ మెంబర్ కర్నూల్ శ్రీశైలం ఆధ్వర్యంలో సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ 600 సంవత్సరాల క్రితమే అందరూ భగవంతుని చేరుకోవచ్చు అనే సందేశాన్ని ఇచ్చి విశ్వ గురువుగా మారిన సంతు రవిదాస్ మహారాజును ఈ సమాజం ఆదర్శంగా తీసుకోవాలని వందల సంవత్సరాల క్రితమే మీరాబాయి లాంటి జ్ఞానవంతురాలు అయిన మహిళలు కూడా సొంత రవిదాస్ యొక్క భక్తురాలుగా శిష్యురాలుగా మారిపోవడం అంటే ఆయన ఎంత గొప్పవారో అర్థమవుతుందని అలాంటి మహనీయుని యొక్క ఆశయాలను మనం నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవనూరి శ్రీనివాస్ రజిత,అలాగే ఉప్పరి సంఘం నాయకులు కాటుపల్లి శంకర్, మరియు రేషన్ డీలర్ల సంఘ సభ్యులు కన్నూరి మల్లేష్, ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్ కర్నూల్ గాండ్ల, అనిల్ రాజు, సమ్మయ్య, రాహుల్, అడ్డూరి మల్లయ్య, కానూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిన భారతదేశం

- అన్నిరంగాల్లో అద్భుత పురోగతి..
- మందిరంతో విశ్వవ్యాప్తమైన దేశకీర్తి
- అవినీతి అంతమే మోదీ లక్ష్యం..
- వారసత్వ రాజకీయాలపై అలుపెరగని పోరు..
- మూడవ విజయంతో అదరగొడతాం..
- కేంద్ర ఎరువులు కర్మాగారాల శాఖామంత్రి పురుషోత్తం రూపాలా



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్ :** అయిదువందల యేళ్ళుగా వివాదంలో ఉన్న అయోధ్య రామాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి కోట్లాది హిందువుల మనోభావాలను కాపాడిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని కేంద్ర మత్స్య పశుసంవర్ధక పాడిపరిశ్రమశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు విజయ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం పెద్దపల్లికి చేరుకున్న యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి జెండా చౌరస్థాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే 5వ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ వారసత్వపాలన కారణంగా అంతులేని అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు అందువల్లే దేశం వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు వారసత్వ రాజకీయాలను మోదీ ఒంటరిగా ఎదుర్కుంటున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను అంతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని అలాంటి మోదీ నిర్ణయాలు ఉండబోతాయని ధీమా వ్యక్తం చేశారు శాస్త్ర విజ్ఞాన రంగాల్లో దేశం దూసుకుపోతుందని చందమామ మీద పరిశోదనలు చేసే స్థాయికి మన శాస్త్రజ్ఞులు చేరుకున్నారన్నారని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్న బిజెపికి మరోసారి ఓటు వేసి మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు ఆరు గ్యారెంటీల పేరుతో దగా చేస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని ఆరోపించారు ఆచరణ సాధ్యంకాని ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ఎన్నికల్లో గెలుపొందిందని రూపాలా దుయ్యబట్టారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెడతామని భరోసా కల్పించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీగా అభివర్ణించిన ఆయన ఒక ఎంపి ఇంట్లో లెక్కలు తేలని రూ.3కోట్ల నగదు దొరకడం ఇందుకు నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయ సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ పార్లమెంటు ప్రభారి కొప్పు భాష పార్లమెంటు ప్రోగ్రాం సహ ఇన్చార్జి రావుల రాంనాథ్ దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ రాష్ట్ర నాయకులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ ప్రభారి అర్మల్ల పోచం తంగెడ రాజేశ్వర్ రావు దాడి సంతోష్ మేకల శ్రీనివాస్ యాదవ్ పోల్సాని సంపత్ రావు క్యాతం వెంకట రమణ మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఎర్రోళ్ళ శ్రీకాంత్ ఉప్పు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గని ప్రమాదంలో బయట జరిగిన ప్రమాదానికి కోటి రూాలు చెల్లించడానికి యూనియన్ బ్యాంక్ అంగీకారం

- ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 25/అక్షరం న్యూస్:** ఏఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు గనిలో కానీ,బయట కానీ ప్రమాదవ శాత్తు మరణిస్తే కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రేపు అనగా 26-2- 2024 సోమవారం రోజున హైదరాబాదులో ముఖ్యమంత్రి ఎదుట యాజమాన్యం తో ఒప్పందం చేసుకొనుటకు అంగీకరించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. 3సంవత్సరాల క్రితం ఎస్ఆర్పి 3గనిలో ప్రమాదం జరిగి 4 కార్మికులు మరణిస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యం లో కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడం, ఏఐటియుసి నాయకత్వం పలు దఫాలుగా యాజమాన్యాన్ని,అన్ని బ్యాంకులను కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడం ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాత్రమే ప్రమాదవశాత్తు సింగరేణి కార్మికుడు చనిపోతే 70 లక్షల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించారని అదేవిధంగా ఆ కార్మికులకు 70 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించారని, ఆ తరువాత ఆసిఫాబాద్లో రెస్క్యూ సభ్యులు ఇద్దరు మరణిస్తే వారికి కూడా 70 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించారని కానీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పలు దఫాలుగా బ్యాంక్ అధికారులతో చర్చించి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరడం ద్వారా కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చుటకు యూనియన్ బ్యాంక్ రేపు ఒప్పందం చేసుకుంటున్నారని ,అంతేకాకుండా ప్రతి సంవత్సరం 274 రూపాయలు అదనంగా చెల్లిస్తే మరో 30 లక్షలు చెల్లించుటకు అంగీకరించారని,మొత్తం ఒక కోటి 30 లక్షల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. సింగరేణిలోని కార్మికులు ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి లో కూడా ఖాతాదారులుగా ఉన్నారని ఎస్బిఐ,హెచ్డిఎఫ్సి బ్యాంక్ అధికారులు కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాదిరిగా కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చుటకు అంగీకరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు,లేని పక్షంలో సింగరేణి కార్మికుల ఎస్బిఐ,హెచ్డిఎఫ్సి ఖాతాలను యూబీఐ బ్యాంకు కు బదిలీ చేసుకుంటారన్నారు.కాబట్టి మిగతా ఎస్బిఐ హెచ్డిఎఫ్సి గ్రామీణ బ్యాంక్ అధికారులు కూడా కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ,వారు కూడా చెల్లించేలా కృషి చేస్తామని అన్నారు.సింగరేణి కార్మిక సోదరులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియు సి) చేసిన కృషిని గమనించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి అండర్ -14 క్రికెట్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు

- నేటి నుంచి 29వ వరకు జడ్చర్ల పట్టణంలో...




రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్(ఎస్.జి.ఎఫ్.టి.ఎస్) అండర్-14(బాలురు) క్రికెట్ పోటీలకు ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా (కరీంనగర్, పెద్దపల్లి,జగిత్యాల, సిరిసిల్ల)జట్టు వెళ్ళింది. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని మినీ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ టి ఎస్ సెక్రటరీ డాక్టర్ కే. రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కొమురోజ్. శ్రీనివాస్ తెలిపారు. 67 వ ఎస్ జి ఎఫ్ టి ఎస్ క్రికెట్ పోటీలు ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తారు. గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ టి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో జరిగాయి. ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా( కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల) నుండి రాష్ట్రస్థాయి పోటీలకు క్రికెట్ టీంను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి పల్లె సాక్షిత్ రావు(కెప్టెన్),ఎస్.కే సాదిక్(వైస్ కెప్టెన్), ఎం.డి తాజొద్దిన్, అర్.చిరు వెంకట ప్రసాద్, కే. కౌశిక్, అర్. ఆశ్రిత్, సి.హెచ్ రక్షిత్ లు, కరీంనగర్ జిల్లా నుండి ఎం.డి అఫ్రిద్, ఏ.సిద్దార్థ, జి. అచ్యుత నాథ్ ఆనంద శాస్త్రి లు , సిరిసిల్ల నుండి జీ.శివనాగ్, డి.చరణ్ తేజ్, జే.నవదీప్, పి.ఈశ్వర ప్రసాద్,మణికంఠ లు, జగిత్యాల జిల్లా నుండి పి.రాహుల్, ఉన్నత్ శౌర్య లు సెలెక్ట్ కాగా,కోచ్%ఁ%మేనేజర్ గా కే.సాయినాథ్ పటేల్ వీరి వెంట వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్.జీ.ఎఫ్ సెక్రటరీలు పోతన శ్రీనివాస్(కరీం నగర్),కొమురోజు శ్రీనివాస్ (పెద్దపల్లి), పిఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు అంతడుపుల.శ్రీనివాస్,రాచర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# 317 జీవో సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు హర్షనీయం




- టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ జనవరి -25(అక్షరం న్యూస్):** జివో 317 ద్వారా అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫారసు చేయటం కోసం జివో 292 ద్వారా వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం పట్ల టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శివనగర్ ఉన్నత పాఠశాలలో దోర్నాల భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా పాతూరి హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపు కోసం గత ప్రభుత్వం 2021 డిసెంబర్ 6 న జివో 317 ద్వారా ఏకపక్షంగా విడుదల చేసిన మార్గదర్శకాల కారణంగా పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని, క్యాడర్ లో జూనియర్ అయినందుకే స్వంత జిల్లాలను వదిలి పరాయి జిల్లాకు కేటాయించబడ్డార ని భార్యా భర్తలను వేర్వేరు జిల్లాలకు కేటాయించారనీ అన్నారు. పూర్వపు సర్వీసును వదులుకుని అంతర్జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యా భర్తలు కూడా తిరిగి వేరు చేయబడ్డారని అన్నారు. నిబంధనల ప్రకారం భార్యాభర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకు న్యాయం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా యుయస్పిసి, ఆయా ఫోరమ్ లు నిర్వహించిన ప్రాతినిధ్యాలను గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. పోరాటాలను నిరంకుశంగా అణచివేసిందన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబుకు టిపిటిఎఫ్ పక్షాన సమస్యను కూలంకషంగా వివరించడం జరిగిందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీవో 317 ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారం చేస్తామని మానిఫెస్టోలో పేర్కొన్నారు. ఆ మేరకు ఈరోజు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటం ఒక ముందడుగు అని అన్నారు. దోర్నాల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ జివో 317 అమలు కారణంగా ఉత్పన్నమైన సమస్యలను ఉపసంఘం అధ్యయనం చేసి సత్వరమే సానుకూల పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

మహిళా ఉపాద్యాయినుల స్థానికతను నిర్ణయించు కోవడానికి వారికే ఐచ్చికత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్ రెడ్డి, దుమాల రామనాథ్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ పూరెల్లి రవీందర్ ,జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు,మళ్ళారపు పురుషోత్తం, సత్తు రవీందర్, విక్కుర్తి అంజయ్య ,కార్యదర్శులు దబ్బెడ హన్మండ్లు, రేగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీచైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి నియమకంపట్ల హర్షం..

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి నియమకంపట్ల టి యు డబ్ల్యూ జే గ్రామీణ ప్రాంత విలేకరుల రాష్ట్ర కమిటీ సభ్యుడు దొంతిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, జిల్లా ఉపాధ్యక్షులు టిఎన్ స్వామి, ముచ్చర్ల గోపాలకృష్ణ, అలక సైదిరెడ్డి ,ఈగ శ్రీనివాసరావు, సభ్యులు చామకూరి వీరయ్య బుడిగ శంకర్ లు ఆదివారం హర్షం వ్యక్త చేశారు, శ్రీనివాస్ రెడ్డి నియమకం తొ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతాయని ఆశాభా వంవ్యక్తం చేశారు, జర్నలిస్టులందరూ ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## పురోహితులకు పట్టు వస్త్రాలతో మొక్కులు చెల్లించిన ఘనపురపు అంజయ్య



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 25:** పురోహితులకు పట్టు వస్త్రాలతో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య మొక్కులు చెల్లించారు. పట్టణంలోని బొడ్రాయి పునః ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవ ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కుమ్మరి బొడ్డుపల్లి వంశీకులు ముత్యాలమ్మ పూజారులు 15 మందికి పట్టు నూతన వస్త్రాలు కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య స్వంత ఖర్చులతో మొక్కులు చెల్లించిన అనంతరం రెండవ రోజు కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఉమ దంపతులు, మహబూబాబాద్ ఎంపీ కవిత, పురపాలక సంఘ చైర్మన్ బొడ్రాయి కమిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి చేతుల మీదుగా మా అసోసియేషన్ అధ్యక్షులు కమలానగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, బొడ్డుపల్లి ఉపేంద్రం సరస్వతి స్కూల్, బొడ్డుపల్లి కొమరమ్మ, బొడ్డుపల్లి పాపయ్య, బొడ్డుపల్లి పద్మ మిగతా వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి బొడ్డుపల్లి వంశీకులు ముత్యాలమ్మ పూజారుల కుటుంబాలు కౌన్సిలర్లు ఎడ్ల వేణు మాధవ్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల రమేష్, గోన శ్యామ్, బెల్లంకొండ శ్రీనివాస్, కర్పూరపు గోపి, ఆకుల హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిఎంలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మాత్యులు పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా ఆదివారము స్థానిక రామగిరి అతిథి గృహమునకు విచ్చేసిన సందర్భంగా ఏ.పీ.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, ఇంచార్జీ ఆర్జీ-3 జీ.ఎం ఎన్. రాధాకృష్ణ లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారితోపాటు ఎస్ ఓ టు జి. ఎం. జీ. రఘుపతి, ఏ.సి.పి రమేష్ గౌడ్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** శనివారం రాత్రి తల్లాడ మండలం రామనుజవరం గ్రామానికి చెందిన కోడూరు వెంకటనారాయణ - వెంకటరావమ్మా దంపతుల కుమారుడు జనార్దన్ రావు - ఝాన్సీ లా వివాహ వేడుకకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, మీర్జా మహబూబ్, లచ్చిరెడ్డి, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తొలి బోనం సమర్పించిన కుమ్మరి వంశీలు



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 25:** బొడ్రాయి పునః ప్రతిష్ట తొలి వార్షికోత్సవ పురస్కరించుకొని అమ్మవారికి కుమ్మరి వంశీయులు తొలి బోనం సమర్పించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న బొడ్రాయి పునః ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రెండో రోజ ఆదివారం కుమ్మరి బొడ్డుపల్లి వంశీకులు ముత్యాలమ్మ పూజారుల తరపున చెల్లించేందుకు తొలి భోనం నిమ్మకాయల దండను మా అసోసియేషన్ అధ్యక్షులు కమలానగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత దంపతులను బొడ్డుపల్లి వంశీకులను సిద్ధం చేయగా వారిని మంగళ వాయిద్యాలు బైండ్ల పూజారులు గంగుల శ్రీనివాస్ తథితరులతో కలిసి ఆహ్వానించిన బొడ్రాయి కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, కౌన్సిలర్లు పోతురాజు రాజు, ఎడ్ల వేణు మాధవ్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దారా ఇందు భారతి, ఎడ్ల రమేష్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఇనుగుర్తి సుధాకర్ దంపతులు, మందుల రఘు, గోన శ్యామ్, కర్పూరపు గోపి, TPCC OBC సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ పింద్రాల రాందాస్, ఆకుల హరిప్రసాద్, పట్టణ ప్రముఖులు కమిటీ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్..

**- అన్నదానం ప్రారంభించిన మదన్‌లాల్**



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ అలుగు వద్ద ఉన్న దాసాంజేనేయ్య స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నా వైరా నియోజకవర్గ బీఆర్ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మదన్ లాల్ కు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నా వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంసికి రూ.100కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 25/అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ అభివృద్ధి కొరకై రూ.126 కోట్లు సీఎం గ్రాంట్స్ రూ.10కోట్లు,డీఎంఎఫ్‌టీ నుంచి రూ.16కోట్లు,మున్సిపల్ గ్రాంట్స్ క్రింద రూ.100కోట్లు మంజూరు చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగ స్వామి,కార్పొరేటర్ మహంకాళి స్వామి హాజరై మక్కాన్‌సింగ్, శ్రీధర్‌బాబు, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రామగుండం ప్రాంతాన్ని బీఆర్ఎస్ పాలకులు నిర్వీర్యం చేశారని, కేవలం పేపర్‌లలో ప్రకటనలకు పరిమితమై అంకెల గారడీ చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజాపాలన రూ.126కోట్లు రామగుండం అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కి దక్కిందన్నారు. ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ గెలిస్తే ఏమి చేయడని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రచారం చేశారని, కానీ మక్కాన్‌సింగ్ గెలిస్తే ఏం చేస్తాడన్నదాని కి ఇది నిదర్శనమన్నారు. వంద రోజుల్లో రూ.126కోట్లు తీసుకువచ్చిన మక్కాన్‌సింగ్ రాబోయే ఐదేళ్లలో ఎన్ని నిధుల్కెనా తీసుకువచ్చి రామగుండంను అభివృద్ధి చేస్తాడనే నమ్మకం ఏర్పడిరదన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు,రామగుండాని కి పూర్వవైభవానికి తీసుకురావడానికి నూతన పవర్ ప్రాజెక్టుల కోసం మక్కాన్‌సింగ్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎండీ ముస్తాఫా,పాతిపెల్లి రవి, పెండ్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగంధర్, చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీను, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, ఫజల్, నజీమోద్దీన్, ఉదయ్ రాజ్, నజీమ్, మారెంగుల రమేష్, మాలెం మధు, అబిద్, శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి రవి, గడ్డం శ్రీను, గుంపుల తిరుపతి, బోడకుంట రజిత, గఫూర్, కుంట సది, చెరుకు శంకర్, చంద్రమోహన్, పత్తెం రాజు, ఆడెపు రవి, మల్లేష్‌యాదవ్, బైరిమల్ల రాజ్‌కుమార్, గోపగోని మల్లయ్య, మొబిన్, రాంటెంకి శ్రీను, బొంతల లచ్చన్న, దాముక పవన్, శ్యాంసుందరచారి, జనగామ స్వామి, రామ్‌రాజ్, వీరారెడ్డి, జనగామ సది, ఆసీఫ్, ఇండ్ల ఓదెలు, తిరుపతిరెడ్డి, ఉపేంద్రచారి, రామిళ్ల శివ పాల్గొన్నారు.



# ప్రజా సంఘాలు బలంగా ఉంటే , ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ పిలుపు**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాలు బలమైన ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం బాల్ నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నిర్మాణ బాధ్యుల సమావేశం ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యం శివ శంకర్ అధ్యక్షతన జరిగింది, సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏం బాల నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల కోసం ప్రజా సంఘాలు ముఖ్య భూమిక పోషించాలని ఆయన అన్నారు నిరంతరం బీసీ హక్కుల సాధన కోసం బిసి కులగనన కోసం పోరాటం చేయాలి, ప్రజా కళాకారుల కోసం ఉద్యోగాలు కోసం ఉద్యమించాలని ప్రజా కళాకారులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని దాన్ని అది ఏమించాలంటే ఉద్యోగాలు కల్పించాలని రైతు సంఘం నాయకులు రైతుల పక్షాన రైతుల కోసం పండించిన పంటకు గిట్టుధర కల్పించాలని నిరంతరం పోరాటాలు చేయాలి, రైతులు వ్యవసాయం చేస్తే అప్పుల పాలయ్యి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం రైతు సంఘం నాయకులకు పై ఎంతైనా ఉందని అన్నారు, యువజన సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, చదువుకున్న విద్యార్థుల కోసం నిరంతరం పోరాటాలు చేసి ఉద్యోగాలు వచ్చేవరకు పోరాటం నిర్వహించాలని అన్నారు, మహిళా సంఘం నాయకులు నిత్యం మహిళలపై దాడులు మహిళల కోసం రిజర్వేషన్లు అమలు చేయాలని మహిళలపై ప్రతి నిత్యం ఏదో ఒక చోట దాడులు చేస్తున్న వారిపై పోరాటాలు నిర్వహించి మహిళలకు స్వేచ్ఛ కలిగించాలని నిరంతరం మహిళల ఆకుల కోసం పోరాటాల నిర్వహించాలని మహిళా నాయకురాలకు పిలుపునిచ్చారు, విద్యార్థులకు నిరంతరం ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సరైన వసతులు లేక పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు అందించక రేటు పాఠశాలలను ఆశ్రయించి ప్రైవేటు పాఠశాల విద్యార్థుల్లో పై ముక్కు వినండి వసూలు చేస్తూ విద్యార్థులను వేధిస్తున్నారని ఇప్పటికైనా స్కూల్ నుండి కాలేజ్ దాకా అనేక అనేక సమస్యల తోటి విద్యార్థులు శతమాసం అవుతున్నారు వాళ్ళ సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, దళిత హక్కుల సాధన కోసం నిరంతరం దళితుల సమస్యల మీద ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం జరిగింది, ఎస్సీ యువతకు సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకోవాలని ఎస్సీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని దళితులు స్మశాన వాటికలో ఆలయ ప్రవేశాలు దళితులకు సంబంధించిన మూడేళ్ల భూమి కోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పి విజెయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే ఏసయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కృష్ణాజి, డి బాలమురళి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శు కే వెంకటమ్మ ,ఆర్ ఇంద్రమ్మ, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి లక్ష్మీపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, బాల పిరు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, బుల్లెద్దుల శ్రీనివాసులు, శివ కృష్ణ, పర్వతాలు, డి వెంకట్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.




# కష్టకాలంలో పార్టీ జండా మోసిన మైనార్టీ నాయకుడు జమాల్ షరీఫ్

**- నామినేటెడ్ పదవి ఇవ్వాలి పలువురు మైనార్టీ నాయకులు ప్రభుత్వానికి విన్నపం**


**- పలు సేవా కార్యక్రమాల్లో జమాల్ భాయ్ ముందంజ**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 25:** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ బలోపేతానికి నిరంతం దోహదపడుతున్న న్యాయవాది జమాల్ షరీఫ్‌కు నామినేట్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని మైనార్టీ నాయకులు కోరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన యువ నాయకుడు,సీనియర్ కాంగ్రెస్ నేత జిల్లాలోని మైనారిటీలను ఏకతాటిపై తీసుకొచ్చారని, కష్ట సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ కి వెన్నంటే ఉండి అండగా నిలిచారు. భారాస హయాంలో కాంగ్రెస్ పార్టీని అణిచివేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ యత్నించినా ప్రభుత్వానికి ఎదురొడ్డిని కాపాడుకొనేందుకు యత్నించారు. అక్రమ కేసులు బనాయించి కార్యకర్తలను జైళ్లకు తరలించినా న్యాయవాదిగా ఉన్న కాంగ్రెస్ నాయకుడు జమాల్ షరీఫ్ వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని ఆందోళనలు చేపట్టారు. అంతేకాకుండా మైనార్టీలను ఒక్కతాటి పైకి తీసుకొచ్చేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మైనార్టీ సమావేశాలు. ముషాయెరాలు నిర్వహిస్తూ మైనార్టీల్లో అవేర్‌నెస్ కల్పించారు. పార్టీ అధికారంలో లేకపోయినా అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని భువనగిరి పార్లమెంటు పరిధిలో ముస్లిం మైనార్టీల్లో మనోధైర్యం కల్పించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు..కాంగ్రెస్





పార్టీలో మైనార్టీల మనుగడ లేకుండా చేసేందుకు భారాస నాయకులు యత్నిస్తేదానికి పూర్తి భిన్నంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో మైనార్టీలను కోఆర్డినేట్ చేస్తూ ప్రస్తుత పరిస్థితిలో మైనార్టీలు కేవలం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మాత్రమే భవిష్యత్తు ఉంటుందని విస్తృతంగా ప్రచారం చేసారు. కాంగ్రెస్ పార్టీకి పనిచేయకుండా కార్యకర్తలను మభ్యపెట్టేందుకు యత్నించినా మైనార్టీలకు ధైర్యం చెబుతూ పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఆరు స్థానాలు గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించారు. జనగామ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకునిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య భారాస పార్టీలోకి వెళ్లేందుకు యత్నిస్తూ పార్టీని డిస్టబ్ చేయడానికి యత్నించినా మైనార్టీ కార్యకర్తలకు ధైర్యం చెప్పి పార్టీని కాపాడుకొనే యత్నం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా భావిభారత కాబోయే ప్రధాని మంత్రి, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర లో పాల్గొన్నారు. అంతేకాకుండా జోడో యాత్ర ప్రాధాన్యతను కార్యకర్తలకు వివరించేందుకు యత్నం చేశారు. భారతీయ జనతా పార్టీ దేశాన్ని విఛిన్నం చేసేందుకు ప్రజల్లో వైషమ్యాలను పెంచేందుకు చేస్తున్న యత్నాన్ని ఎలా తిప్పి కొట్టాలో వివరించారు. కరోనా కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయ సహకారాలు అందించారు, 2023 లో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేశారు. మైనార్టీలను ఏకతాటిపై తీసుకు రావడం వల్ల 12లోనుంచి 10 నియోజకవర్గాల్లో గెలుపు కోసం తన వంతు కృషిచేశారు. పార్టీ కష్ట సమయంలో కూడా కాంగ్రెస్ జెండా పట్టుకొని ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన ప్రతి ఆదేశానికి స్పందించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు, గతంలో ఉన్న అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ,కేసులు పెట్టిన భయపడకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడు, 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేశారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్న జమాల్ షరీఫ్‌ను కళ్లారా చూసిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,జనగామ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మైనార్టీల కోటాలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తిచేశారు అంతేకాకుండా జమాల్ భాయ్ పలు సేవా కార్యక్రమంలో ముందుండి ప్రజల మన్నాలు పొందారు .భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పార్టీ మరింత అభివృద్ధి చెందాలంటే పార్టీ కోసం అహర్నిషలు కృషి చేసిన జమాల్ షరీఫ్ లాంటి నాయకులకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని మైనార్టీ నాయకులు,మహుమ్మద్ అయ్యూబ్,మహబూబ్, న్యాయవాది మహమ్మద్ రఫీ మతీన్,మహ్మద్ అసద్ తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ రషీద్, అహ్మద్, షఫీ, నిస్సార్, షేక్ అలీమ్,రష్మ, ఆరిఫ్, బాబా, సల్మాన్,ఇమ్రాన్,రాజు, రవి,హన్మంతు ఇతర మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అశేష భక్త జనుల మధ్యన శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం





**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:** మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జాతర ఘనంగా కొనసాగుతున్నాయి. నేడు స్వామి వార్ల రథోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ అధికారులు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవల్లో ముఖ్య ఘట్టం రథోత్సవం సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దయెత్తున భక్తులు వచ్చి స్వామి వార్లను దర్శించుకున్నారు. సాయంత్రం సమయంలో వేలాదిమంది భక్తులు స్వామి వార్ల రథోత్సవంలో పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్‌కు ఎక్సలెన్సీ అవార్డు..




**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ కు ఎక్సలెన్సీ అవార్డు లభించింది గత సంవత్సరం 465 సేవా కార్యక్రమాలకు మీల్స్ ఆన్ వీల్స్ పర్మినెంట్ ప్రాజెక్టులకు ఈ అవార్డు లభించింది. జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్తు రావు చేతుల మీదుగా ఆదివారం ఖమ్మం లో జరిగిన మూడో క్యాబినెట్ సమావేశంలో చింతోజు నాగేశ్వరరావుకు అందజేశారు ఎక్సలెన్స్ అవార్డు అందుకోవటం పట్ల పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.అనంతరం జిల్లా లయన్స్ క్లబ్ లో జరిగే సేవా కార్యక్రమాలు నిమిత్తం వైస్ డిస్టిక్ గవర్నర్ %××% నంబూరు మధు 50వేల రూపాయలు జిల్లా గవర్నర్ సిహెచ్.వి. శివప్రసాద్ కు మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు హోటల్ కావేరి లో జరిగిన జిల్లా క్యాబినెట్ మీటింగ్ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వైరాలో జరిగే సేవా కార్యక్రమాలు మరియు జిల్లాలో జరిగే సేవా కార్యక్రమాలకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని విడిజి %××%నంబూరు మధు తెలిపారు. ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల ఆయన అభినందించారు. చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం క్లబ్బులోని లయన్స్ సభ్యులందరూ నాకు అన్ని విధాలుగా సహకరించడంతో నేను అవార్డు క్లబ్ ద్వారా అందుకోవడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. పర్మినెంట్ ప్రాజెక్టులు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలకు గాను ఎక్సలెన్సీ అవార్డు క్లబ్ ద్వారా అందుకున్న నాగేశ్వరరావును పలువురు అభినందనలు తెలియజేశారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు గాట్ అంబాసిడర్ గవర్నర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత నూకల ప్రసాద్ రావు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావ సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ చింతలపు డి వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు వై బుచ్చి రామారావు కాటేపల్లి రామకృష మిట్టపల్లి నాగేశ్వరరావు రాయపూడి వెంకటేష్ నాళ్ళ నాగేశ్వరరావు పులికృష్ణార్జునరావు మాదినేని దుర్గాప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి పెరుమాళ్ళ కృష్ణమూర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.




# స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో సోదరుడు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్ కోరం కనకయ్య మాజీ మంత్రి జే చిత్తరంజన్ దాస్ హాజరై స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప కార్యక్రమంలో స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో అడిషనల్ డైరెక్టర్ గా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. పేదవారికి ఆరోగ్యపరంగా ఉత్తమ సేవలు అందించారని అన్నారు. ఆయన సేవలు మరువలేని అని అన్నారు. మల్లు వ్యవసాయ క్షేత్రంలో స్వర్గీయ మరియు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా మంత్రి తుమ్మల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిడిగొండ హైస్కూల్లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 25:** మండలంలోని నిడిగొండ హైస్కూల్లో 1986-1987 టెన్త్ బ్యాచ్కు చెందిన విద్యార్థులు పెంబర్తి గ్రామంలోని సృజన హోమ్స్ కాటేజీలో ఆదివారం ఘనంగా అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన చిన్న నాటి మిత్రులంతా ఒక్క చోటకు చేరి..మధుర స్మృతులను నెమరువేసుకుంటూ సందడి చేశారు. పరస్పరం ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అతికం ప్రభాకర్, కాలే తిరుమల్ కుమార్, బుస్సారి భానూజీ, బత్తిని నర్సింహా, గైని శ్రీనివాస్, మోర్తాల ప్రభాకర్, గొట్టం కరుణాకర్, బిర్రు నర్సయ్య, వేముల మల్లేష్, బత్తోజు సిద్దిరాములు, వాణి, కవిత, అరుణ కుమారి, మేఘమాల, జయమ్మ, అనిత, కోమల, సుచరిత, మహేశ్వరి, సుభాషిణి, ఉమ. భాస్కర్, తూడి సుదర్శన్, రామకిషన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో వర్సరాజుకు బంగారు పతాకం..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ,కొల్లూర్ లో జరగుతున్న రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో పురుషుల విభాగం లో భద్రచలం కు చెందిన వర్స రాజు 400 మీటర్ల పరుగుపందెం లో 50.45 సెకన్స్ లో పూర్తి చేసి బంగారు పతాకాన్ని, 14 సంవస్త్రలా లొపు విభాగం లో భద్రచలేం కు చెందిన సాయి ఆదిత్యవంశీ 400 మీటర్ల పరుగు పందెం లో 54 .20 సెకన్స్ లో పుర్తి చూసి రజిత పతాకాన్ని గేలుపొందారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ సందర్భంగా వర్స రాజు కోచ్ శ్రీనివసరావు ను మరియు సాయి ఆదిత్యవంశీ కోచ్ కె.శివ కుమార లను జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యకులు గొట్టపు రాదా కృష్ణ ,అర్గనైజింగ్ సెక్రటరి బి.హనుమంత రావు ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ట్రేసర్ర్ రాసపల్లి రాజెందర్ ప్రసాద్ అభినందించారు .

## శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో వైరా ప్రాజెక్ట్ నందు ప్రత్యేక పూజలు చేసిన.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పురపాలక సంఘం చైర్మన్ సుతాకాని జైపాల్, పాలేటి నరసింహరావు, పొదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, ఆది ఆనందరావు, మిట్టపల్లి నాగేశ్వరరావు, పదిమల పుష్పాలత, ధర్నా రాజశేఖర్, చెరుకూరి కిరణ్, శ్రీదర్, ఏదునూరి శ్రీను, వాంకుడోత్ బిక్య, తోటకూర గోపి, శరత్ చౌదరి, తేజవత స్వామి, మున్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుంది ఎమ్మెల్యే విజన్న



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని గుండ్లపల్లె గ్రామంలో ఆదివారం ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులు దాదాపు పది లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని అన్నా రు కాంగ్రెస్ ప్రభుత్వం తోటి అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రతి గ్రామంలో ఎక్కడ అయితే సమస్యలు ఉంటాయో ఆ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తారని . అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోకు లావణ్య నారాయణరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ మాజీ సర్పంచ్ ముప్పాల శంకర్ బైరి రవి సొప్పరి రాజయ్య పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి అనిల్ రెడ్డి రాజ్ కుమార్ కందుల రమేష్ ప్రతాప్ వీరన్న తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చిన్నారులకు తీవ్ర గాయాలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆదివారం కుక్కల దాడుల్లో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణా నగర్ యేసు మూడు సంవత్సరాలు, పాత బస్తీలోని కాటా మోక్షిత్ గౌడ్ నాలుగు సంవత్సరాలు, శివాలయం సంధిలో కొలిపాక సాన్విక నాలుగు సంవత్సరాలు ఆ ముగ్గురిపై కుక్కలు దాడి చేశాయి.. ఈ దాడిలో చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన చిన్నారులను హుటాహుటిన కరీంనగర్, గోదావరిఖని లోని ఆసుపత్రిలకు తరలించారు...

## డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లుకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన దశ దిన వైరా మండల పరిధిలోని స్థానాల లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైరా టౌన్ అధ్యక్షుడు ఏదునూరి సీతరాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పమ్మి అశోక్, స్థానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు ఏదునూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లుకు ఘన నివాళి..

- మల్లు వెంకటేశ్వర్లు ప్రకృతి తెలిసిన వైద్యులు...
- వారి నిష్క్రమణ మల్లు కుటుంబానికి తీరని లోటు.. బీపీ నాయక్



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):**
వైరా: మల్లు వెంకటేశ్వర్లు కి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సోదరులు మల్లు వెంకటేశ్వర్లు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా వారి స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనగా, కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరావులతో కలిసి మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరి పుట్టినరోజు వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 25(అక్షరం న్యూస్):**
మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు సందర్భంగా ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేయాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పలువురికి స్వీట్ పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ కూనారపు రేణుకాదేవి మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్లు ఆళ్ల రాజిరెడ్డి గుండేటి మధు యాదవ్ తౌలిచూరి కొమురయ్య తీర్థాల కుమారస్వామి ఆలయ ధర్మకర్తలు వెంకటస్వామి శ్రీకాంత్ గౌడ్ నీతో పాటు పార్టీ%జూ% వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బర్ల శీను

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంథని నియోజక వర్గ ప్రజల తరఫున మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..ధన్వాడలో పుట్టి సర్పంచిగా రాజకీయ జీవితం ప్రారంభించి సమితి అధ్యక్షునిగా, ఎల్ ఎం బి బ్యాంక్ చైర్మన్ గా, 1983 నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా ఎన్నో ఉన్నతమైన పదవులను చేసి చివరి వరకు ఈ ప్రాంత ప్రజల మంచి కోసం ఆలోచించిన నాయకునికి ఈ ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చిందని చాలా సంతోషకరమని ఆయన తెలిపారు.



# లక్ష్మీ పురం రామ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి 3 కోట్ల 20 లక్షలు మంజూరు...

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 (అక్షరంన్యూస్):** వైరా మండలం లోని స్నానాల లక్ష్మీపురం గ్రామం లోని పురాతన రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ పనులకు 3.20 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఆ మేరకు ఎండోమెంట్ కమీషనర్ హైద్రాబాద్ నుండి జిల్లా కలెక్టర్, ఖమ్మం ఎండోమెంట్ కమీషనర్ కు ఆర్ సి నెంబర్ %ఎ% 2/01044/2024/31.01.2024. ఉత్తర్వులు విడుదల చేసింది.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం స్నానాల లక్ష్మీ పురం లో రానున్న మహాశివరాత్రి 5 రోజుల పాటు జాతర జరగనుంది.అందుకోసం ఇప్పటికే వైరా ప్రాజెక్ట్ అలుగు వాగు పరివాహక ప్రాంతం లో మొదటి గ్రామంగా ఏటి ఒడ్డున ఉన్న రామ లింగేశ్వర స్వామి దేవాలయానికి పురాతన ప్రాముఖ్యత ఉన్నది.ఎన్నో ఏళ్లుగా మహా శివరాత్రి జాతర జరుగుతుంది.అట్టి దేవాలయానికి ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి 50 లక్షలు,అభిషేకం మండపానికి 50 లక్షలు, ఆరుబయట వేదిక నిర్మాణానికి 20 లక్షలు, దార్మెట్రీ - 1 కు 50 లక్షలు, దార్మెట్రి -2 కు 50 లక్షలు, స్నానపు గదులు,మరుగు దొడ్ల నిర్మాణానికి 50 లక్షలు,సత్రాల (విశ్రాంతి గదులు)నిర్మాణానికి 50 లక్షలు మొత్తం 3 కోట్ల ఇరవై లక్షలు మంజూరు చేసింది.



# స్పందించిన పంచాయతీ అధికారులు



అక్షరం
Main pages - 25 Feb 2024 - Page 6

### గ్రామ పంచాయతీ బావి నీళ్లు మధ్యలోనే అడ్డగింత..!

- ఓ వ్యక్తి పంట పొలానికి మళ్లింపు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 24(అక్షరం న్యూస్):
గ్రామ పంచాయతీకి చెందిన బావి నుండి గ్రామానికి రావలసిన మంచినీళ్లు మధ్యలోనే అడ్డగించి తన పంట పొలానికి మళ్ళించుకున్నాడు ఓ మాజీ ప్రజా ప్రతినిధి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ పంచాయతీ బావి నుంచి వచ్చే పైపులైన్ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పంట పొలానికి మళ్లించుకున్నాడు. దీంతో గ్రామానికి వెళ్లవలసిన మంచినీళ్లు మధ్యలోనే ఆగిపోవడంతో గ్రామస్తులు నీటి అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని రోజులుగా ఈ తతంగమంతా నడుస్తున్న పంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఓ మాజీ ప్రజా ప్రతినిధి స్థాయిలో ఉండటం వల్లే తన పంట పొలానికి మళ్ళించుకున్న పైపులైన్ ను అధికారులు సీజ్ చేయటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ అధికారుల అండదండలతోనే గ్రామపంచాయతీ పైప్ లైన్ ను తన పొలానికి మళ్లించుకున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మేరకు పంచాయతీ అధికారులను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని, వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు.

- అక్షరం కథనానికి స్పందన

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన బావి నుండి గ్రామానికి రావలసిన నీళ్లను మధ్యలోనే అడ్డగించి ఓ వ్యక్తి పంట పొలానికి మళ్లించుకోవడం గూర్చి అక్షరం దినపత్రికలో ఆదివారం వచ్చిన గ్రామపంచాయతీ బావినీళ్లు మధ్యలోనే అడ్డగింత..! అనే వార్త కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ నీటిని అడ్డగించిన వ్యవసాయ పొలానికి వెళ్లి పైప్ లైన్ ను సీజ్ చేశారు. గ్రామపంచాయతీ పైప్ లైన్ నీటి వాడకం మళ్లీ పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్య ను అక్షరం దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చి, పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం



# కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఓకే చట్టం



- కేంద్ర మంత్రి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:** భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా అన్నారు... ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రలో భాగంగా రామగిరి మండలానికి రావడం ఎంతో సంతోషమని అన్నారు..భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలైంది కానీ జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ వల్ల అక్కడ కాలేదు భారతదేశంలో రెండు చట్టాలు విభజించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఏ ప్రధాని కూడా చేయని సాహసం నరేంద్ర మోడీ చేసి జమ్మూ కాశ్మీర్ కూడా విముక్తి కలిగించాడు అని అన్నారు. 370 ఆర్టికల్ వల్ల అక్కడ ఎస్సీ ఎస్టీలకు ఓబిసి వాళ్లకు రిజర్వేషన్లు కలగలేదని దానివల్ల నష్టపోయింది చాలా పేద కుటుంబాలని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని చెప్పారు. ఆ తర్వాత ఏ గ్రామానికి వెళ్ళినా కూడా తెలంగాణ ప్రాంతంలో కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోటే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు.. దేశంలో ఎక్కడికి వెళ్లినా గ్రామాలు అభివృద్ధి చెందినా అంటే కేంద్ర నిధుల తోటి అని అలాగే దేశంలో రోడ్లు బాగుపడ్డాయి అంటే కేంద్ర నిధులే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకే చట్టం ఒకే రకమైన అభివృద్ధి నరేంద్ర మోడీ లక్ష్యం తెలిపారు.. రామ మందిరం మీద అనేకమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు అయోధ్యలో బాల రామ మందిరాన్ని నిర్మించి ప్రారంభించిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి,మజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి, జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం, బిజెపి రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, పొన్నం సదానందం, తీగల శ్రీధర్, రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# చిదురాల సురేష్‌ను సన్మానించిన ఏఐసిసి కార్యదర్శి

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 25 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారంలో ఉత్తేజంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్ ను ఏఐసిసి కార్యదర్శి, జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ ఆలవారు శాలువాతో సన్మానించారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం కృషి చేసినందుకు సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికల హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా చిదురాల సురేష్ వ్యవహరిస్తున్న నేపథ్యంలో, రాహుల్ గాంధీ నీ దేశ ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సైతం క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం విస్తృతం చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609